
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
బుధవారం 1 మే 2024



రిజిస్ట్రేషన్లు జగన్మాయ..!

- పేదల ఇళ్లకు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు
- రిజిస్ట్రేషన్ల శాఖలో కానరాని ఈసీ, నకలు పత్రాలు
- ఇది రిజిస్ట్రేషన్ల నిబంధనలకు విరుద్ధం
- రుణాలకు బ్యాంకులు ససేమిరా
- పేదల ఓట్ల కోసమే వైసీపీ జగన్నాటకం



కడప(కలెక్టరేట్), ఏప్రిల్ 30: జగన్ మాటలు నమ్మి ఓట్లేసి గద్దెనెక్కిస్తే పేదల జీవితాలతో ఆడుకుంటున్నారు. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకం పేరుతో ఒక్కసారిగా ప్రతి జిల్లాలో లక్ష మందికి పైబడి పేదలకు సెంటు, సెంటున్నర స్థలాలను పంచి పెట్టారు. ఇళ్లు కట్టి తాళం ఇస్తానని హామీ ఇచ్చి తూచ్ అన్నారు. కేవలం కేంద్రం ఇచ్చే రూ.1.80లక్షలతో ఇల్లు కట్టించే విషయంలో చతికిల పడ్డారు. దాదాపు లక్షా 10 వేలకు పైగా ఇళ్లకు గానూ కేవలం 31 వేల గృహాలు బలవంతంగా లబ్ధిదారులను అప్పుల పాలు చేసి కట్టుకొనేటట్లు చేశారు. దీంతో జగనన్న ఇళ్లు పొందిన లబ్ధిదారుల్లో వైసీపీపై అసహనం నెలకొంది. దీంతో ఉలిక్కిపడిన జగన్ ఒక్కసారిగా రూట్ మార్చారు. ఎన్నికల సమయం రావడంతో.. పేదల ఓట్లే టార్గెట్‌గా ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్లంటూ కొత్త పల్లాయి ఎత్తుకున్నారు. బ్రిటీష్ కాలం నుంచి నేటి వరకు స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లతో ఆస్తుల భద్రత, భరోసా కల్పించే ఆ శాఖకు సంబంధం లేకుండా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు తెరలేపారు. పేదల ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత రిజిస్ట్రేషన్లంటూ హుకుం జారీ చేశారు. పేదలు ఇళ్లు కట్టక పోయినా సరే... ఉచిత రిజిస్ట్రేషన్లంటూ జీవోలిచ్చారు. పైసా ఖర్చు కాదని సంబరపడి అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా జనాలు రిజిస్ట్రేషన్ల కోసం ఎగ బడ్డారు. ఎన్నికల కోడ్ వచ్చే ముందే జిల్లాలో దాదాపు 90 వేల మందికి పైగా పేదలు ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేసుకోవడం గమనార్హం.

వీఆర్వో, సచివాలయ సెక్రటరీ, తహశీల్దార్ల సంతకాలతో ఉచిత రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు దిగడం రిజిస్ట్రేషన్ శాఖ చట్టానికి విరుద్ధమనే వాదన వినిపిస్తోంది. అయితే జగన్ సర్కారు సచివాలయాల ద్వారా చేసిన రిజిస్ట్రేషన్లతో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధం లేదని అధికారులు తేల్చి చెపుతున్నారు. తమ శాఖలో రిజిస్ట్రేషన్ జరిగినట్లు డాక్యుమెంట్ నకలు కానీ, ఈసీ (ఎన్‌క్రోచ్‌మెంట్ సర్టిఫికేట్) వివరాలు తమ రికార్డుల్లో ఉండవని ఖరాఖండిగా చెబుతున్నారు. ఇవి కావాలంటే మీ రిజిస్ట్రేషన్లు సచివాలయాల్లో జరిగాయి కాబట్టి అక్కడే తీసుకోవాల్సిందే తప్ప తమ శాఖకు సంబంధం లేదంటుండటంతో పేదలు విస్తుపోతున్నారు. అంతేకాదు వీటికి బ్యాంకుల్లో రుణాలు కావాలంటే రిజిస్ట్రేషన్ శాఖ ధ్రువీకరించాలే తప్ప, సచివాలయ రిజిస్ట్రేషన్లకు పైసా ఇచ్చేది లేదని చెబుతున్నారు. దీంతో సచివాలయాల రిజిస్ట్రేషన్లు బూటకమా? ఇపుడు జరిగిన రిజిస్ట్రేషన్లన్నీ జగన్మాయా? అనే సందేహాలు అబ్ధిదారుల్లో వ్యక్తమవుతున్నాయి.

రిజిస్ట్రేషన్ శాఖకే ఎసరు

బ్రిటీష్ కాలం నుంచి ఉన్న స్థిరాస్తుల భద్రత చట్టం ద్వారా స్థిరాస్తిదారులకు ఒక భరోసా, నమ్మకం కలిగిస్తోంది రిజిస్ట్రేషన్ శాఖ. కూడ బెట్టుకున్న సొమ్ముతో ఇళ్లు, భూములు ఆ శాఖ ద్వారా రిజిస్టర్ జరిగితే పది కాలాల పాటు స్థిరాస్తి పదిలంగా ఉంటుందనే నమ్మకం ఉంది. కానీ జగన్ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో ఉచిత రిజిస్ట్రేషన్ల పేరుతో నిబంధనలకు పాతర వేసి ఓట్ల కోసం జిమ్మిక్కులకు దిగాడని విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ విధానాలు చూస్తే రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాలకు మంగళం తప్పదా? అనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. ఇకపోతే ఏదైనా ఆస్తుల రిజిస్ట్రేషన్ జరగాలంటే డాక్యుమెంట్ రాతకోతలు సాగాలి, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ల రుసుం బ్యాంకులో చలానా చెల్లించాలి. అపుడే స్థిరాస్తిదారులకు నమ్మకం ఉంటుంది. తమ ఆస్తులకు సంబంధించి రుసుం చెల్లించి, ఈసీ, నకలు, ఇతరత్రా వివరాలు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకోవచ్చు. ఆడపిల్లల పెళ్లిళ్లు, బిడ్డల చదువులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైతే బ్యాంకులో తనఖా పెట్టి రోజుల వ్యవధిలో రుణం పొందవచ్చు. కానీ ఉచిత రిజిస్ట్రేషన్ల పత్రాలకు బ్యాంకు రుణం పొందాలంటే వీలు కాదు. ప్రభుత్వ జీవోలో పేర్కొన్న విధంగా పదేళ్ల కాలపరిమితి దాటి, మళ్లీ రిజిస్ట్రేషన్లు జరిగితేనే బ్యాంకులు రుణాలిస్తాయి. అంత వరకు సచివాలయాల్లో జరిగిన ఉచిత ఇళ్ల రిజిస్ట్రేషన్లు చెల్లవ్ అనే విషయం తెలిసీ వైసీపీ ఓట్లకోసం ఆడిన జగన్నాటకం అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల వ్యయ పరిశీలకులు నీనా నిగం



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల వ్యయ పరిశీలకులు నీనా నిగం

కడప(కలెక్టరేట్), ఏప్రిల్ 30: జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టిన వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్) ఎన్నికల నిర్వహణ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో ఆమె జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామ రాజుతో కలసి ఎన్నికల వ్యయపరిశీలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు కేఎస్ భారతి, సత్యేంద్రసింగ్ మెహారా, రాజేష్‌కుమార్, నగర కమిషనర్ ప్రవీణ్‌చంద్, అసిసెట్టంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్‌లు హాజరయ్యారు. ఎన్నికల సన్నద్ధత కోసం జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగంకు వివరించారు. జిల్లాలోని 7 నియోజక వర్గా లు, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలతో కలిపి 2035 పోలింగ్ కేంద్రాలు, 22 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లాలో మొత్తం 16 విభాగాలకు సంబంధించిన నోడల్ అధి కారులు, 7నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు సజావుగా జరుగుతున్నాయన్నారు. రెండు విడతల్లో పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వ హించామని.. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడతున్నామన్నారు. కౌంటింగ్‌కు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని వివరించారు అనంతరం రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లా డుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరిస్తూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్య ర్థులకు సమాన అవకాశాలను కల్పించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలకుల కమిటీ సభ్యులు ఆనంద్‌నాయక్, నాగరాజ రావు, వెంక టేశ్వర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షర్మిలమ్మ విజయానికి బాసటగా నిలుస్తాం

- పాత్రికేయుల సమావేశంలో పలువురు పాస్టర్లు

కడప (మారుతీనగర్) ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నుంచి కడప పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో వున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి విజయానికి బాసటగా నిలుస్తామని పలువురు పాస్టర్లు స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో క్రైస్తవుల గళం వినపడాలంటే షర్మిలమ్మ గెలిచి తీరాలన్నారు. మంగళవారం స్థానిక జయరాజ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాస్టర్లు ఎం.విజయ్‌భాస్కర్, డీవీ ప్రసాద్‌రావు, డేవిడ్‌రాజు మాట్లాడారు. గత పదేళ్లుగా కేంద్రంలో సాగుతున్న బీజేపీ పాలనలో క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. యథేచ్ఛగా చర్చిలపై దాడులు జరుగుతు న్నా పాస్టర్ల గురించి పట్టించుకునే నాథుడే లేరన్నారు. మత ప్రచారం పేరుతో పాస్టర్లపై అక్రమ కేసులు బనాయిస్తున్నప్పటికీ వారిని ఆదరించే నాయకులే కరువయ్యారన్నారు. మణిపూర్‌లో క్రైస్తవులపై ఊచకోతలకు పాల్పడినా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. మున్ముందు మరిన్ని దాడులు జరిగే వీలుందని.. కావున క్రైస్తవుల రక్షణ కోసం నడుం బిగించిన షర్మిలమ్మను గెలిపించుకునేందుకు క్రైస్తవులు కంకణబద్ధులు కావాలన్నారు. తదనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ యావత్ క్రైస్తవ సమాజంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ వర్గాల రక్షణకు ఇండియా కూటమి కట్టుబడి వుందన్నారు. కడప లోక్‌సభ అభ్యర్థి వున్న వైఎస్ షర్మిలారెడ్డితో పాటు కమలాపురం అసెంబ్లీ నుంచి ఇండియా కూటమి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి చంద్రను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో పాస్టర్లు కృపాకుమార్, మోజెస్, మహేష్, స్వామిదాసు, శుభాకర్, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాస్టర్లు

పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద గొడుగు మాటున పోలీసులు



జగన్ వస్తే..

ఒకప్పుడు ముఖ్యమంత్రి వస్తున్నారంటే జనాలు ఎదురు చూసేవారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ వస్తున్నారంటే మాత్రం జనం జడుసుకుంటు న్నారు. ఈయన ఒకప్పుడు పరదాల మాటున పర్యటనలు చేశారు. ఇప్పుడు ఏకంగా ప్రధాన వీధుల్లో దుకాణాలన్నీ మూత వేయించి, పట్టణంలోకి వచ్చే దారులన్నింటినీ బారికేడ్లతో బంధనం చేయించి సభలు పెడుతున్నారు. మంగళవారం సొంత జిల్లా మైదుకూరులోనూ ఇదే తీరులో వైఎస్ జగన్ సభ జరిగింది. ఇంత చేసినా జనం ఆయన ప్రసంగం ఆసాంతం విన్నారా అంటే అదీ లేదు.. జగన్ మాట్లాడటం మొదలు పెట్టిన నిమిషాల వ్యవధిలోనే ఒక్కొక్కరు మెల్లగా జారుకున్నారు. అర్ధగంట సభకు ఏడుగంటలకు పైగా తమను అవస్థలకు గురిచేయడం ఏంటంటూ పలువురు విమర్శించారు.

మైదుకూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం జగన్



జడుసుకుంటున్నారు

- అర్ధగంట సభకు.. ఏడు గంటలకు పైగా ఆంక్షలు
- మైదుకూరు అష్టదిగ్బంధనం
- మైదుకూరులోకి వాహనాలను వెళ్లనివ్వకుండా బారికేడ్లు
- ఎండకు అల్లాడిన జనం
- అవే అబద్ధాలు వల్లెవేసిన జగన్
- తనను గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు..
- లేదంటే ఉండవంటూ బ్లాక్‌మెయిల్ మాటలు

మైదుకూరు, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం సీఎం వైఎస్ జగన్ మైదుకూరు వచ్చారు. షెడ్యూలుకంటే ఒకటిన్నర గంట ఆలస్యంగా సభ మొదలైంది. అప్పటికే తరలించిన జనాలు ఎండకు అల్లాడిపోయారు. ఈ సభలో జగన్ మాట్లాడుతూ.. తన ప్రభుత్వంలో చేపట్టిన పథకాలను వివరించారు. ఇప్పుడు సూపర్‌సిక్స్ పేరుతో ఇంటికి కిలో బంగారు ఇస్తా.. ఒక బెంజి కారు ఇస్తా అంటూ చంద్రబాదు ముందుకు వచ్చాడని ఇవన్నీ మీరు నమ్ముతారా అంటూ జనాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు అనని మాటలను అన్నట్టుగా బహిరంగ సభ సాక్షిగా జగన్ అబద్ధపు వ్యాఖ్యలు చేయడంతో జనం విస్తుపోయారు. మీరం తా ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపిస్తేనే ఇప్పుడు మీకు వస్తున్న సంక్షేమ పథకాలు అందుతా యని.. లేకుంటే రావు అనే ధోరణిలో ప్రజలను బ్లాక్ మెయిల్ చేసేలా ప్రసంగం సాగింది.

రాజోలికి ఇంత ప్రాధాన్యత ఉందనుకోలేదు

"మన ప్రభుత్వంలో రాజోలి రిజర్వాయర్ పూర్తి చేస్తామని శంకుస్థాపన చేశా. అయితే కోవిడ్, మరో వైపు ఆర్థిక ఇబ్బందులతో రాజోలి నిర్మించలేక పోయా.. పైగా గత నాలుగేళ్లు వర్షాలు కురియడంతో దాని అవసరం లేదు.. కనపడలేదు. ఈ ఏడాది వర్షాలు కురవక పోవడంతో రాజోలి అవసరమేంటో, ప్రాముఖ్యత అర్థమయింది. కనుక వచ్చే టర్మ్‌లో కచ్చితంగా రాజోలి ప్రాజెక్టును పూర్తి చేస్తా" అంటూ జగన్ హామీ ఇచ్చారు. ఇప్పటికే ఉక్కు ఫ్యాక్టరీకి రెండుసార్లు సీఎం శంకుస్థాపన చేసినా దాని నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. అది కళ్లెదుటే జిల్లా వాసులకు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. రాజోలి రిజర్వాయర్ నిర్మిస్తామని నాలు గేళ్ల క్రితం ఇచ్చిన హామీని ఇన్నాళ్లు అమలు చేయకుండా.. ఎన్నికల సమయంలో మరోసారి అదే హామీని ఇవ్వడం మైదుకూరు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. 'శిలాఫలకాలతో సరి..' అంటూ రాజోలి జలాశయంపై మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రముఖంగా కథనం ప్రచురి తమైంది. దీనిని ఎంపీ అవినాశ్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్ల డంతో.. ఆయన వచ్చే టర్మ్‌లో పూర్తి చేస్తానంటూ మళ్లీ హామీ ఇచ్చారు.

జగన్ మాట్లాడుతుండగానే వెనుతిరిగిన ప్రజలు

సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం మొదలు పెట్టగానే.. మహిళలతో పాటు అభిమానులు సభా ప్రాంగణం నుంచి వెనుతిరిగారు. జగన్ 1.40కి హెలిప్యాడ్‌కు రాగా 1.56 నిమిషాలకు సభా ప్రాంగణంకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బస్సు పైకి ఎక్కి 2 గంటలకు ప్రసంగం ప్రారంభించి 2.32 నిమిషాలకు ముగించారు. అక్కడ నుంచి హెలిప్యాడ్‌కు చేరుకొని 3 గంటలకు హెలిక్యాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు.

జగన్ ప్రసంగం ఆరంభంలోనే ఇళ్లకు వెళుతున్న జనం



అరగంట సభకు ఏడుగంటలు పాట్లు

మైదుకూరులో సీఎం సభ నడిరోడ్లో పెట్టడం... అది కూడా అరగంట సభ కోసం దాదాపు 7 గంటల పాటు పట్టణమంతా దిగ్బంధం చేయడంతో స్థానికులతో పాటు వ్యాపారులు, ప్రయాణికులు తీవ్ర అగచాట్లు పడ్డారు. స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులో సభ ఏర్పాటు చేస్తే పట్టణమంతా వాహన రాకపోకలను నిలిపేశారు. ప్రొద్దుటూరు రోడ్డులో వ్యాపారస్తులు తమ దుకాణాలు మూసివేశారు. ఇంటి బయట, పైన పోలీసులు నిఘా పెట్టారు. మేడలపైకి ఏ ఒక్కరిని పంపకుండా పోలీసులు అడ్డుకున్నారు. కేవలం నడిరోడ్డుపైనే నిలబడి చూడాలని హుకుం జారీ చేశారు. సొంత ఇంటి వారు సైతం మేడపైకి ఎక్కొద్దు అనడంతో యజమానులు సైతం అవక్కాయ్యారు. మైదుకూరు పట్టణంలోకి వాహనాలు రాకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు ఎత్తివేసి క్రమబద్ధీకరించారు.

పోలీసుల అగచాట్లు

సీఎం జగన్‌కు భద్రత కల్పించేందుకు వచ్చిన సిబ్బంది ఉదయం 10 గంటల నుండే మండుటెండలో కాపలా కాశారు. రోడ్లు, మేడలపై మండుటెండలో భద్రతా సిబ్బంది అగ చాట్లు పడ్డారు. ప్రధాన కూడళ్లలో సెల్‌పాయింట్ వారు ఏర్పాటు చేసుకున్న పెద్ద గొడుగుల మాటున నిలబడి తలదాచుకున్నారు. అలాగే మేడలపై ఉన్న పోలీసులకు గొడుగులు పంపిణీ చేయడంతో వాటి చాటున మండుటెండలో 6 గంటల పాటు నిలబడిపోయారు. కాగా ఆటోలో అన్నం ప్యాకెట్లు రావడంతో చాలా మంది పోలీసులు వాటి కోసం ఎగబడ్డారు.



అన్నం ప్యాకెట్ల కోసం ఎగబడిన పోలీసులు



ప్రొద్దుటూరు రోడ్డులో మూతవేసిన దుకాణాలు



ఉదయం 10 గంటలకే బద్వేల్ రోడ్డులో నిలిపేసిన వాహనాలు

నేటి నుంచి షర్మిల పర్యటన



(కడప-ఆంధ్రజ్యోతి): పీసీసీ చీఫ్, కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి బుధవారం నుంచి కడప పార్లమెంటు పరిధిలో పర్యటించనున్నారు. బుధవారం బద్వేలు డివిజన్‌లోని కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు, అట్లూరు మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటలకు కాశినాయన మండలం వడ్డమాను గ్రామం నుంచి ప్రచారం నిర్వహిస్తారు.

జగన్ సభకు వచ్చి వ్యక్తి మృతి



మృతిచెందిన ఊసుపల్లె అంకయ్య (ఫైల్‌ఫొటో)

ఖాజీపేట, ఏప్రిల్ 30: వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో మంగ ళవారం మధ్యాహ్నం సీఎం వైఎస్ జగన్ నిర్వహించిన సిద్ధం సభకు హాజరైన ఓ వ్యక్తి వడదెబ్బకు గురై సకాలంలో వైద్యం అందే అవకాశం లేక మృతిచెందారు.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభకు జనాలు రావడం లేదు. దీంతో వైసీపీ నేతలు ఒక్కో వ్యక్తికి రూ.300 డబ్బు, మద్యం, బిర్యానీ ఇచ్చి తరలిస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు మైదుకూరులో సిద్ధం సభ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ సభకు వచ్చిన వారికి ఇక్కడి కల్యాణమండపంలో బిర్యానీ పెట్టారు. కాగా.. ఖాజీపేట మండలం కొత్తపేట పంచాయతీలోని కొత్తనెల్లూరు హరిజనవాడకు చెందిన ఊసుపల్లె అంకయ్య (70)తో పాటు మొత్తం పదిమందిని సిద్ధం సభకు తీసుకొచ్చారు. వీరు వచ్చిన ఆటోను మసీదు వద్ద చెట్టుకింద ఉంచారు. అందరికీ మందు బాటిల్ ఇచ్చి కల్యాణమండపంలో బిర్యానీ తినమని చెప్పారు. వీరు మద్యం తాగాక బిర్యానీ తినేందుకు వెళ్లారు. అక్కడ ఎండ వేడికి తట్టుకోలేక.. ఊసుపల్లె అంకయ్య బిర్యానీ తినకుండా వచ్చి ఆటోలో కూర్చుని సొమ్మసిల్లి పడిపోయాడు. వెంట వచ్చిన వారు ఆయనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని ప్రయత్నించగా మైదుకూరు నాలుగు రోడ్ల కూడలిలో బహిరంగ సభ ఉండడంతో పట్టణంలోకి పోలేని పరిస్థితి. దీంతో తిరిగి ఖాజీపేటకు బయల్దేరారు. ఖాజీపేటలో కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఆస్పత్రులు మూతవేశారు. మరలా అక్కడి నుంచి చెన్నూరుకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయాడని చెప్పారు. దీంతో ఊసుపల్లె సుంకయ్య మృతదేహాన్ని కొత్తనెల్లూరు హరిజనవాడకు తీసుకొచ్చారు. అంకయ్యకు భార్య ఉంది. భర్తను కోల్పోవడంతో నాకు దిక్కెవరు అంటూ లబోదిబోమని ఏడ్వడంతో చూసినవారు కంటతడి పెట్టారు. సభకు తీసుకెళ్లకుంటే ఇంటి వద్ద ఉండేవాడని, ప్రాణం పోయేది కాదని పలువురు పేర్కొన్నారు.

అవును.. లక్ష అడ్వాన్స్ ఇచ్చేశారు

- రాజీనామా చేసిన వలంటీర్లకు వేతనాలు
- ప్రచార ఖర్చులకు ఇచ్చే డబ్బు సరిపోవడం లేదంటూ కార్పొరేటర్ల ఘోష
- మీకోసం మా ఉద్యోగాలు పోగొట్టుకున్నాం.. మరి మాకేంటి కొందరు వలంటీర్లు
- అటు కార్యకర్తలకు, ఇటు వలంటీర్లకు చెప్పుకోలేక కార్పొరేటర్లు సతమతం

కడప, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అవును కడప అసెంబ్లీలో ముందుచెప్పుకున్న ఒప్పందం మేరకు కొందరికి అడ్వాన్స్ లక్ష రూపాయలు అధికారపార్టీ ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే మేము అడిగింది ఎంత... మాకు చెప్పింది ఎంత... ఇపుడు ఇచ్చేది ఎంత.. ఇలా అయితే ఎలా అంటూ కొందరు కార్పొరేటర్లు, నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కడప అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి హోరాహోరీగా సాగనున్నాయి. టీడీపీ అభ్యర్థి మాధవీ, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషకు గట్టి సవాల్ విసురుతోంది. తొలినాళ్లలో మాధవిని అంజాద్‌బాష అండ్ కో లైట్ తీసుకుంది. మహిళ కదా మమ్మల్ని ఏం చేస్తుందిలో అనుకుంది. అయితే వైసీపీ పాలనలో కడపలో జరిగిన దౌర్జన్యాలు, దందాల కారణంగా ఇబ్బందిపడ్డ బాధితులంతా కాసుకొని ఉన్నారు. అయితే జగన్ పాలనపై వ్యతిరేకత ఉంది. దీంతో పాటు ప్రచారంలో మాధవి దూసుకెళ్తోంది. అయితే ఆలస్యంగానైనా వైసీపీ వాస్తవ పరిస్థితులు కనుక్కుంది. కార్పొరేషన్ పరిధిలో 50 మంది కార్పొరేటర్లు ఉంటే 49 వైసీపీ వారే. ఎస్సీ, ఎస్టీ డివిజన్‌లలో పేరుకు మాత్రమే వారు పెత్తనమంతా ఆ డివిజన్ ఇన్‌చార్జిలదే. అయితే కొంతమంది కార్పొరేటర్లు, నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఆర్థిక ప్రయోజనాలు, పదవుల్లో కొందరికి రాబడి ఉంది. మిగతా కొంతమంది కార్పొరేటర్లు అసంతృప్తిగా ఉన్నారు. కొందరు కార్పొరేటర్లు, కీలక ఇన్‌చార్జిలకు తాయిలాలకు తెర లేపారని చెబుతారు. స్థాయిని బట్టి ఒక్కొక్కరికి రూ.5 నుంచి రూ.10లక్షలు ఇచ్చేలా ఒప్పుకున్నారు. అయితే ఇపుడు తొలివిడతలో ఒప్పందం మేరకు లక్ష రూపాయలు ఇచ్చినట్లు వైసీపీ సర్కిల్లో ప్రచారం సాగుతోంది. ఒప్పందం మేరకు తొలివిడత అడ్వాన్స్ లక్ష ఇస్తున్నారంటూ వైసీపీ వర్గాల చెప్పుకుంటున్నాయి.

ఇలాగైతే ఎలా...

కడప అసెంబ్లీలో వైసీపీ ముమ్మరంగా ప్రచారం చేస్తోంది. నాలుగు ప్రాంతాలుగా విభజించుకుంది. ఏ డివిజన్‌కు అయితే ప్రచారానికి వెళ్తారో అక్కడ ఎంతెంత డబ్బులు ఇవ్వాలనేది కూడా ఇన్‌చార్జిలు చెబుతారు. డిప్యూటీ సీఎం అంజాద్‌బాష వెళితే రూ.25వేలు (ఉదయం ప్రచారం అయితే అందరికి టిఫెన్ పంపిణీ). డిప్యూటీ సీఎం తమ్ముడు అహ్మద్ బాష, అల్లుడు ఉమర్, మేయర్ సురేష్‌బాబు, ప్రచారంలో భాగంగా రూ.15వేలు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఇక ఏం చేసినా వలంటీర్లకు ఈనెల జీతం ఇస్తున్నట్లు చెబుతారు. వైసీపీ అధికారంలో ఉండడంతో పెద్దఎత్తున డబ్బులు ఇస్తున్నారని ఉంది. అయితే ఇంత వరకు వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో మా బతుకేందంటూ అడుగుతున్నారు. ఒక్కో డివిజన్‌కు రూ.10లక్షలు ఇస్తామంటూ అసంతృప్తులను బుజ్జగించారు. అలాంటి వారితో పనిచేయించుకుంటున్నారు. వారు కూడా క్యాడర్ కాళ్లు చేతులు పట్టుకొని ఎన్నికలకు సిద్ధం చేశారు. మేలు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇపుడు అడ్వాన్స్ రావడం చూసి ఏం చేయాలంటూ నిరాశతో చెబుతున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డీఏ మేనిఫెస్టో

- ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు పసిడి భవిత
- టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి

సంపద సృష్టికర్త, సూపర్ విజన్‌గల మహానేత, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా.. యువతకు బంగారు భవితే అంజెండాగా నిరంతరం శ్రమిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాన్ ఆధ్వర్యంలో రూపొందించిన మేనిఫెస్టోతో మన రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. యువతకు విరివిగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన అంశాలను మంగళవారం ప్రజలకు వివరించారు.


మాధవీరెడ్డికి చీర సారె అందిస్తున్న మహిళలు


మాట్లాడుతున్న మాధవీరెడ్డి


కడప నగరంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు


మాధవీరెడ్డికి హారతి పడుతున్న దృశ్యం



ప్రచారంలో మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 30 : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డీఏ మేనిఫెస్టోను రూపొందించినట్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి తెలిపారు. మంగళవారం కడప నగరం 50 డివిజన్ సాయిపేట బాబా ప్లాట్స్ నుంచి ఎన్నికల ప్ర చారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. అలాగే ఎన్‌డీఏ విడుదల చేసిన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన తెలుగుజాతి పరిస్థితి చూసి తలదించుకోవాల్సి వస్తోందన్నారు. లూటీ కోసమే రూ.13 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్‌రెడ్డి దివాళా తీయించారన్నారు. గత ఐదేళ్లుగా అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగమన దిశగా పయనిస్తోందని, సమాజంలో ఎటు చూసినా అభద్రత, అశాంతి, హత్యలు, ఆత్మహత్యలు కనిపిస్తున్నాన్నారు. ధరలు, పన్నులు, చా ర్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై 8 లక్షల భారం మోపారని ఆరోపించారు. ప్రజలకు పది రూపాయలు ఇచ్చి వంద కొట్టేస్తూ నవమోసాలు చేస్తున్నారన్నారు. పట్టభద్రుల నిరుద్యోగంలో 24 శాతంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉందన్నారు. రైతు ఆత్మహత్యలో మూడో స్థానంలోనూ, 18 ఏళ్లలోపు బాలికలపై జరుగుతున్న అత్యాచారాల్లో రెండోస్థానంలో ఉందన్నారు. పోలవరం నదుల అనురధానాన్ని గోదాట్లో ముంచేశారన్నారు. సంపద సృష్టి ఉపాధి కల్పన కేంద్రమైన ప్రజారాజధాని అమరావతిని జగన్‌రెడ్డి విధ్వసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించినట్లు చెప్పారు. అన్న క్యాంటిన్లు, నిరుద్యోగ భృతి, పండుగ కానుకలు లాంటివి వందకు పైగా టీడీపీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసి ప్రజలకు అన్యాయం చేశారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్టు పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేస్తున్నారని ల్యాండ్, ఇసుక, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్ ఎర్రచందనం రేషన్ బియ్యంమాఫియాతో రూ.8 లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పది శాతం కోత కోసి 16800 రాజ్యాంగ బద్ధ పదవులకు దూరం చేశారన్నారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారన్నారు. 30వేల మంది ప్రాణాలు తీసి వారి భార్యల మాంగల్యాలను మంట గలిపారని ఆవేదన వ్యకగతం చేశారు. గృహ నిర్మాణం పేరుతో పేదలను అప్పులపాలు చేశారని, ప్రశ్నించిన ప్రతిపక్షాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను 600 మందిని హత్య చేయించారన్నారు. బాబాయి వివేకానంద రెడ్డి హంతకులను కాపాడుతున్నారన్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన 12 వేల కోట్లు దారి మళ్లించి గ్రామ, పట్టణాభివృద్ధిని దెబ్బతీశారన్నారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో సామాన్యుల స్వేచ్ఛకు అవకాశం లేకుండా పోయిందన్నారు. బిడ్డల భవిష్యత్తును తుంగలో తొక్కారన్నారు. ఈ విధ్వంస చర్యలను చక్కదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఈ ఎన్నికల రూపంలో ఒక్క అవకాశం మన ముందుకు వచ్చిందన్నారు. సైకో పాలనను సాగనంపి స్వర్ణాంధ్రను నిర్మించుకోవడానికి ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉందని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం సామాజిక న్యాయం కోసం టీడీపీ సూపర్‌సిక్స్ పేరుతో ఆరు హామీలను ప్రజల ముందు ఉంచిందన్నారు. జనసేన ప్రతిపాదించిన షణ్ముఖ వేదం అంశాలను కూడా మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆమోదించడం చాలా ప్రోత్సాహమిస్తోందని తెలిపారు. సూపర్‌సిక్స్‌లో ప్రధానంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు 3వేల నిరుద్యోగ భృతి అందజేస్తారని పే ర్కొన్నారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు ఏటా రూ. 20వేలు ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ప్రతి మహిళకు నెలకు 1500 (19 నుంచి 59 ఏళ్ల వారికి) అందజేస్తారని, ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణం కూడా మహిళలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్, పేదలకు సంపన్నులను చేసే దిశగా పబ్లిక్, ప్రైవేటు పీపుల్స్ పార్టనర్‌షిప్ పథకాలు అలు చేస్తాన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్‌సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచుతామని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యవస్థలో గరిష్ఠంగా 10 లక్షల వరకు సబ్సిడీ రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచడానికి పటిష్ఠ చర్యలను చంద్రబాబు తీసుకుంటారని స్పష్టం చేశారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మెగా డీఎస్సీ ప్రతి సంవత్సం జాబ్ క్యాలెండరు కూడా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయిమెంటు జోన్ ఏర్పాటు చేస్తామన్నారు. అధిక ఉద్యోగ కల్పన చేసి ఎంఎస్‌ఎంఈ సెక్టారుకు ప్రోత్సాహకాలు మూతబడిన ప్రతి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పునఃప్రారంభించి విస్తరిస్తామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉ ద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రపంచ స్థాయి క్రీడల కోసం మౌలిక సదుపాయలు అభివృద్ధి పరిచి రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ క్రీడా పో టీలకు రాష్ట్రాన్ని వేదికగా టీడీపీ ప్రభుత్వం మా రుస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపరేషన్ కోసం డిజిటల్ లైబ్రరీ స్థాపన ఏర్పాటు చేస్తామని ఎన్‌డీఏ ప్రభుత్వం తెచ్చిన పది శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు చేసి ప్రతి ఐదేళ్లకొకసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్ అమలు చేస్తామని అన్నారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రబాబు, నవీన్, రాజు, సుబ్బయ్య, సుధాకర్, వెంకటేశ్, రవి, రాజు, శ్రీధర్, యువరాజ్, అంజనమ్మ, చిరంజీవి, పోలా రామసుబ్బయ్య, సునీల్, శివకుమార్, కిశోర్, జనసేన నాయకులు తుంగ రమణయ్య, రవిశంకర్‌రెడ్డి అత్యధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నేటి నుంచి 31 వరకు 30 పోలీసు యాక్టు

కడప (క్రైం), ఏప్రిల్ 30 : కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మే నెల 1 నుంచి 31 వరకు సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డీఎస్పీ షరీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నా 24గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జీ ఇచ్చి వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అలా లేదంటే చట్టపరంగా చర్యలకు బాధ్యులు అవుతారని డీఎస్పీ తెలిపారు.

నేడు ఎన్నికల భారతం పుస్తకావిష్కరణ



ఎన్నికల భారతం పుస్తకం

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 30 :మేడే కార్మిక దినోత్స వంసందర్భంగా ఎన్నికల భారతం పుస్తకావిష్కరణ చేస్తున్నట్లు కడప జిల్లా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమం కడప నగరం గ్రాండ్ ఇన్ హోటల్‌లో బుధవారం సాయంత్రం 5.30కు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా అరసం అధ్యక్షుడు ప్రొఫెసరు ఎస్.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారని, ఇంటాక్ జిల్లా కన్వీనరు చిన్నపరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఓటరు బాధ్యత కీలకమని మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని యువతరం కదలి వచ్చి ప్రజాస్వామ్యన్ని బలోపేతం చేయాలని కోరుతూ రాసిన కవితలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు.

కడపవాసికి పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం


కె.వి.రమణ

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 30: కడపవాసి కె.వి. రమణకు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (అనంతపురం) వారు పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. రష్యాకు చెందిన నోబెల్ గ్రహీత మీద ఆయన చేసిన రీసెర్చ్ ఎక్స్‌ప్లోరేషన్ ఆఫ్ ట్రమటిక్ ఎక్సీరియన్స్ ఇన్ స్వెత్తులోన అలెక్సీ విచ్‌కు డాక్టరేట్ అందుకున్నారు. ప్రధానంగా మొదటి, రెండో ప్రపంచ యుద్ధంలో నాటి స్త్రీల పాత్ర, వారిని విస్మరించిన విధానం- రష్యా ఆఫ్ఘనిస్థాన్‌లో రష్యా సైనికుల దుర్మరణం, అలాగే ఉక్రేన్‌లోని చెర్నోబిల్ విపత్తు, రష్యా విభజన తదితర అంశాలపై రమణ చేసిన థీసిస్‌ను ఆ యూనివర్సిటీకి సమర్పించి తదుపరి డాక్టరేట్‌ను పొందారు. డాక్టర్ జాకబ్, ప్రొఫెసర్ చిత్ర పర్యవేక్షణలో రీసెర్చ్ చేశారు. ప్రస్తుతం కె.వి.రమణ రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడుగా విధులు నిర్వహిస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పులివెందుల రూరల్, ఏప్రిల్ 30: పట్టణంలోని పలు ప్రాంతాలలో బుధవారం ఉదయం 7.30గంటల నుంచి 9.30గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్, మిని సచివాలయం, కడప రోడ్డు, గురుకుల పాఠశాల, మెడికల్ కళాశాల పరిధిలో విద్యుత్ మెయింటెనెన్స్ కారణంగా ఈ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉజ్వల భవిష్యత్తుకు పునాది మేనిఫెస్టో

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 30: ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు టీడీపీ, జనసేన మేనిఫెస్టో బాటలు వేస్తుందని జనసేన నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మేనిఫెస్టో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. బీసీలకు సబ్‌ప్లాన్ కింద నిధులు కేటాయించడం, ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయడం ద్వారా బీసీలకు ప్రాధాన్యత కల్పించారన్నారు.

ముద్రగడకు మతిభ్రమించింది: టీడీపీ


విలేకరులతో మాట్లాడుతున్న హరిప్రసాద్

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 30 : పిఠాపురంలో పవన్ గెలిస్తే పేరు మార్చుకుంటానని చెప్పడంతో ముద్రగడకు మతి భ్రమించినట్లు స్పష్టమవుతుందని ఓడించే సత్తా ముద్రగడకు ఉంటే తానే పోటీ చేయాల్సింది పవన్ గెలిస్తే పేరు మార్చుకుంటాననడం ముమ్మాటికి కుల ద్రోహదమేనని, జగన్‌ నహ మెప్పు కోసం కులం ప్రస్తావిస్తే ఆగ్రహానికి గురి కాకతప్పదని టీడీపీ రాష్ట కార్యనిర్వాహక కార్యద ర్శి హతిప్రసాద్ అన్నారు. మంగళవారం హరిటవర్స్‌లో టీడీపీ బలిజ నేతలు గోపిశెట్టి నాగరాజు, గంధం ప్రసాద్, చిట్టెం రామచంద్రయ్య, నరసింహలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాదరణ ఉన్న నాయకుడికి ఊరితో పని ఉండదని, ఎక్కడి నుంచైనా పోటీ చేసి గెలవగలరన్న సంగతి ముద్రగడ చరిత్ర నెమరు వేసుకోవాలన్నారు. రాజకీయ స్వార్థం కోసం పద్మనాభరెడ్డి పేరు మార్చుకుంటామని చెప్పి కాపు బలిజలపై ఉన్న అభిప్రాయం తేటతెల్లమైందన్నారు. దీంతో బలిజలు, రెడ్ల మధ్య చిచ్చు పెట్టి కుట్రకు పాల్పడి ప్యాకేజీ కోసం ఆరాటపడుతున్నట్లు స్పష్టమవుతుందన్నారు. ముద్రగడ వ్యాఖ్యలతో కులద్రోహి అని నిరూపించుకుంటారన్నారు. జగన్ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిలు వేసే చిల్లర కోసం రాజకీయాలు చేయడం ముద్రగడకు పరిపాటిగా మారి ందన్నారు. పవన్ కళ్యాణ్ గురించి చిన్నతనంగా మాట్లాడితే సహించమని, ముద్రగత కాపు జాతికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని, గడ్డను కాపు, బలిజలు ఎప్పుడో తొలగించారని ఆయన ఎక్కడ ఎలా ఉన్నా కాపు బలిజలు పట్టించుకోరన్నారు. మరోసారి నోరు జారితే సొంత గ్రామంలోనే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

కూటమి అభ్యర్థుల గెలుపే కడప అభివృద్ధికి మలుపు

- టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి


అలిదెనలో ప్రచారం నిర్వహిస్తున్న భూపేష్‌రెడ్డి


కొండాపురంలో నిర్వహించిన ప్రచారంలో భూపేష్‌రెడ్డి

కడప, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ద్వారా కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను, పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, కమలాపురం, బద్వేలు, ప్రొద్దుటూరు నుంచి పోటీచేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా కడప జిల్లా అభివృద్ధికి మలుపు అవుతుందని కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కమలాపురం నియోజకవర్గంలోని వీరపునాయునిపల్లె మండలం, అలిదెన, ఈర్లపల్లె, కమలాపురం టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యకుమార్‌రెడ్డి, కొండాపురం మండలంలో బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డిలతో కలిసి భూపేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ విభజిత రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు గాడిలో పెట్టారన్నారు. 2019-2019 మధ్య కరెంటు, బస్సు చార్జీలు పెంచలేదని, నిరంతరం విద్యుత్ ఉండేదన్నారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, చెత్తసంపద కేంద్రాలు, పట్టణాల్లో రోడ్లు, పరిశ్రమలు ఏర్పాటుచేసేవారన్నారు. అన్న క్యాంటీన్‌లతో ఎంతోమందికి ఆకలి తీర్చేవారన్నారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించేవారన్నారు. అయితే జగన్ సీఎం అయిన తర్వాత వాటిని మార్చేశారన్నారు. కేవలం నవరత్నాలు అంటూ జనానికి మస్కా కొట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల నిధులను దారి మళ్లించి నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడ్డారన్నారు. ప్రతి ఇంటికి మేలు జరిగి ఉంటేనే ఓటు వేయాలని నంగనాచి మాటలు చెప్పిన జగన్ తన పాలనలో ఏ ఇంటికి ఎంత పన్నుల భారం మోపారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో రూ.300 వచ్చే కరెంటు బిల్లు,1000 చేరిందని, పన్నులు రూ.5000కు చేరుకున్నాయన్నారు. ఒకప్పుడు రూ.50తో వచ్చే మందు బాటిల్ ఇపుడు రూ.250 పెరిగిందని ధ్వజమెత్తారు. ఇలా అన్నింటిపై జగన్ పన్నులు బాదేసి నవరత్నాలతో రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తున్నారని మండిపడ్డారు. మరొక్క చాన్స్ ఇస్తే రాష్ట్రం అంధకారమేనన్నారు.

కార్యక్రమాల వివరాలు అప్‌డేట్ చేయాలి

- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య

రాయచోటిటౌన్, ఏప్రిల్30: ఆరోగ్య కార్యక్రమాల వివరాలు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కొండయ్య ఆదేశించారు. మంగళ వారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అన్నమయ్య జిల్లాలోని 48 పీహెచ్‌సీల పట్టణ ఆరోగ్య కేంద్రాల హెచ్‌ఐ ఎంఎస్ (ఆరోగ్య సమాచార నిర్వహణ వ్య వస్థ) నోడల్ అధికారుల నెలవారీ సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీలో వైద్యాధికారుల తర్వాత రిపోర్టులు, క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమ లులో కీలక పాత్ర పోషిస్తాయని అదే సమయంలో ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లాకు రోజు వారీ, వారం, పక్ష నెలవారీ నివేదికలు ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు. ప్రతి పీహెచ్‌సీ నోడల్ అధికారి వారి పీహెచ్‌సీ రిపోర్టులు పెండింగ్ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారి దేనన్నారు. అనంతరం డీపీఎంవో డాక్టర్ రియాజ్‌బేగ్ మాట్లాడుతూ హెచ్‌ఎంఐఎస్ పోర్టల్, ఆర్‌సీహెచ్ పోర్టల్, పీ ఎంవీవీవై అమలులో ఉన్న అన్ని పోర్టల్స్‌లో సమా చా రాన్ని ఏ రోజుకు ఆ రోజు అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ ఐడీలు చేసు కోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ, వడగాలులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వీటికి గురికాకుండా ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై విరివిగా అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యా కెట్స్ నిర్దేశించిన చోట నిల్వలు ఉం చాలని తెలిపారు. డీఐవో డాక్టర్ ఉష శ్రీ, ఎస్‌వో ఓబులేరెడ్డి, డీపీవో ము నీశ్వర్, ఏపీ దేమోలాజిస్ట్ వెంక టేశ్, జిల్లాలోని వివిధ పీహెచ్‌సీల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేటు ఆసుపత్రులను నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య హెచ్చరిం చారు. మంగళవారం ఆయన డీపీఎంవో డాక్టర్ రియాజ్ బేగ్, డీఎస్‌ఎంవో డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి అన్న మయ్య జిల్లా కేంద్రంలో శ్రీవెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను తనిఖీ చేశారు. ఏపీ ఎంసీఈ చట్టం 2002 ప్రకారం ప్రొటోకాల్ అనుసరిస్తేనే ఆసుపత్రులకు అ నుమతి ఇస్తామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ ప్రదేశంతో పాటు రోగులు వేచి ఉండు గది, పొల్యూషన్ సర్టిఫికెట్, బయో వేస్టేజ్ నిర్వహణ, ఫైర్ ఎన్‌వోసీ, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్, వైద్యుల, పారామెడికల్ సిబ్బంది వివరాలు వారి సర్టిఫికెట్లు, మంచినీటి సౌకర్యం, ప్రమాదాల నిర్వహణ, శానిటేషన్, ఆసుపత్రిలో ఉన్న వార్డులు, పడకలు, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ నిర్వహణ, జనరేటర్ ఏర్పాటు మొదలైనవి పరిశీలించారు. ప్రైవేటు ఆసుపత్రులు ప్రమాణాలు పాటించకుంటే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.


శ్రీవెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కొండయ్య

'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబానికి ఏటా రూ.లక్ష'

చక్రాయపేట, ఏప్రిల్ 30: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి ఏటటా లక్షరూపాయలు నగదు జమచేయడం జరుగుతుందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు రామాంజనేయరెడ్డి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాఘవరెడ్డి, భద్రప్ప, రవికుమార్, వేమయ్య, వేమరాజు, సీపీఐ నాయకులు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

'షాహిదా బేగం సేవలు మరువలేనివి'

కడప(రూరల్) ఏప్రిల్ 30 : జిల్లా కోర్టులో సూపరింటెండెంట్‌గా పనిచేసి పదవీ విరమణ చెందిన షాహిదా బేగం సేవలు మరువలేనివని సెకండ్ ఏడీఎం కోర్టు జడ్జి భార్గవి పేర్కొన్నారు. న్యాయశాఖ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పదవీ విరమణ చెందిన షాహిదా బేగంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జడ్జి భార్గవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. షాహిదా బేగం జిల్లా న్యాయశాఖ పరిధిలోని న్యాయశాఖలో 33 సంవత్సరాలు పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు.

ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చెందడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు డి. బాష్కర్, ఎం. నారపరెడ్డి, వి.నాగరాజు, ఎం.శ్రీనివాసులు, గుప్తా, క్రిష్ణమూర్తి, జె. కృష్ణప్రసాద్, ఎస్. అహమ్మద్ బాషా తదితరులు సత్కరించారు.

అంజన్నను దర్శించుకున్న ఆర్జేడీ రాఘవరెడ్డి దంపతులు


గండిలో ఆర్జేడీ రాఘవరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఎంఈఓలు

చక్రాయపేట, ఏప్రిల్ 30: ప్రముఖ క్షేత్రమైన గండిలో వెలసిన వీరాంజనేయస్వామిని ఆర్జేడీ రాఘవరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. మంగళవారం స్వామివారిని దర్శించుకొని పూజలు చే శారు. అనంతరం మండల విద్యాశాఖాధికారులు జాఫర్‌సాదిక్, రామచంద్రారెడ్డి, ఎస్టీయూ నాయకులు గంగారపు శివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దర్మారెడ్డి, ఎస్.దర్మారెడ్డి, వి.జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు ఆర్జేడీ దంపతులను సత్కరించారు.



ప్రత్యేక అలంకరణలో విజయదుర్గాదేవి... విజయదుర్గాదేవి ఆలయంలో రాహుకాల పూజలు చేస్తున్న భక్తులు

ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం

● యువత ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి

కమలాపురం రూరల్, ఏప్రిల్ 30: ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి యువతతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కడప జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి కోసం కొప్పర్తి ప్రాంతంలో ఆరువేల ఎకరాలు తీసుకున్నారని, అయితే కొంతకాలానికి ఆయన దురదృష్ట వశాత్తూ మరణించడంతో తరువాత వచ్చిన రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి కొప్పర్తి ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసిందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా యువతకు కొప్పర్తి ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల్లో ఏ ఒక్క కొత్త పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుతం కొత్త పరిశ్రమ రావాలంటే ముందుగా వారి వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని, అందుకే కొత్త పరిశ్రమ రాలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రైల్వే ఫ్లైఓవర్ కట్టించకపోతే ఓట్లు అడగనని మాట ఇచ్చి నేడు ఆ మాట తప్పి మళ్లీ ఓట్లు అడిగేందుకు వస్తున్నారని తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు పుత్తా లక్ష్మీరెడ్డి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు యల్లారెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ అధ్యక్షుడు కిశోర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



కమలాపురంలో సమావేశంలో పాల్గొన్న యువత(ఇన్‌సెట్) మాట్లాడుతున్న పుత్తా చైతన్యరెడ్డి

టీడీపీలో 50 కుటుంబాలు చేరిక

నగర పంచాయతీ పరిధిలోని పైడిమానుకాలనీలో ఖాదర్‌వలి, నన్నేసాబ్ ఆధ్వర్యంలో పుత్తా చైతన్యరెడ్డి సమక్షంలో 50 కుటుంబాలవారు టీడీపీలో చేరారు. ఏ అవసరం వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని చైతన్యరెడ్డి వారికి భరోసా ఇచ్చారు.

పెండ్లిమర్రి: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీని గెలిపించాలని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి కోరారు. మంగళవారం నందిమండలం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు.

టీడీపీ అధికారంలోకి వస్తే ఆదాయం రెట్టింపు

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 30: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదల ఆదాయం రెట్టింపు అవుతుందని కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాల్ల భూపేష్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి చైతన్యకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అలిదెన, ఓబాయపల్లె, ఈర్లపల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా భూపేష్‌రెడ్డి, చైతన్యకుమార్‌రెడ్డిలకు టీడీపీ కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. డప్పువాయిద్యాలు, బాణసంచా పేలు స్తూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, సాయివర్దన్‌రెడ్డి, మండల టీడీపీ రైతు సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గండి ఓబయ్యయాదవ్, అలిదెన సర్పంచు ఓబులేస్, ఐటీడీపీ సూర్యనారాయణరెడ్డి, నాథ్‌రెడ్డి, చైతన్యకుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, తిరుమలరెడ్డి, గోపాలయాదవ్, సర్పంచు శివమారుతిరెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీని గెలిపించండి

చెన్నూరు: భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీని గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సతీమణి పుత్తా సరళమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని శాటిలైట్ సిటీ, రుద్రభారతిపేటలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పుత్తా కుమార్తె దివ్యశ్రీ, సోదరి యశోదమ్మ, మండల కన్వీనరు కెవిజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లిఖార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, కొండాల చెన్నయ్య, చెన్నూరు రాంప్రసాద్, మాజీ జడ్పీటీసీ చిన్నయ్య, యువనేత నాగం జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు సూపర్‌సిక్స్.. వైసీపీలో ఓటమి ఫిక్స్

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అంతకు మించి అదనంగా కూడా సంక్షేమ పథకాలు అందిస్తామని చెబుతున్న టీడీపీలో గెలుపు సూపర్ సిక్స్‌గా ముందుకు పోతుందని, దీంతో వైసీపీలో ఓటమి ఫిక్స్ అయినట్లేనని కమలాపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి సతీమణి శ్రీచైతన్య అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని చిన్నమాచుపల్లె, శేషయ్యగారిపల్లెలో ఇంటింటికీ తిరిగి టీడీపీని గెలిపించాలని ప్రచారంగా చేశారు. ఇప్పటికే యువగళం పేరుతో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువనేత లోకేశ్‌బాబు చెప్పారని, అలాగే టీడీపీ అధికారంలోకి రాగానే తొలి సంతకం డీఎస్సీ పైనే పెడతామని చంద్రబాబు కూడా చెప్పారన్నారు. అభ్యర్థి సతీమణికి చిన్నమాచుపల్లెలో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. టీడీపీ సీనియర్ నేతలు లింగారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మాదినేని భాస్కర్, బాదినేని బీమా, బాలా, లోకనాథం, మాకం భరత్, లక్ష్మీనారాయణ, పుత్తా రామసుబ్బారెడ్డి, శ్రీధర్, చంద్ర, వెంకట్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామసుబ్బయ్య, సీనియర్ నాయకులు చెన్నూరు చిన్నపరెడ్డితో పాటు మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

సీకేదిన్నె: టీడీపీ గెలుపే రాష్ట్రాభివృద్ధికి పిలుపని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అల్లుడు డాక్టర్ యశ్వంత్‌రెడ్డి తెలిపారు. సీకేదిన్నె మండలం బయనపల్లె, బుగ్గలేటిపల్లి, మూలవంక గ్రామాల్లో మంగళవారం ఇంటింటికి తిరిగి పథకాలను వివరించారు. సాయినరసింహారెడ్డి, డాక్టర్ క్రిష్ణకిశోర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, మోహన్‌బాబు, సుబ్బిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేశవరెడ్డి, డి.వి.సుబ్బారెడ్డి, వీరకుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రమణయ్య పాల్గొన్నారు.



టీడీపీలోకి ఆహ్వానిస్తున్న పుత్తా చైతన్యరెడ్డి



శేషయ్యగారిపల్లెలో శ్రీచైతన్యకు హారతి ఇస్తున్న మహిళ

యువకుడి దారుణ హత్య



మహ్మద్‌బాషా మృతదేహం



పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ

● నిందితులను త్వరలో పట్టుకుంటాం : డీఎస్పీ

కమలాపురం రూరల్, ఏప్రిల్ 30: నగర పంచాయతీ పరిధిలోని పక్కీరువీధికి చెందిన మహ్మద్‌బాషా ఉరఫ్ ఘని (26) అనే యువకుడు సోమవారం అర్ధరాత్రి దారుణహత్యకు గురయ్యాడు. మంగళవారం హత్య జరిగిన స్థలాన్ని డీఎస్పీ షరీఫ్ స్థానిక సీఐ రామక్రిష్ణతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇందిరమ్మకాలనీకి చెందిన ముబారక్, మహ్మద్‌బాషాలకు గతంలో క్రికెట్ ఆట విషయమై గొడవ జరిగింది. అయితే మృతుడు తన స్నేహితులతో కలిసి తరచూ క్రికెట్ ఆడేందుకు వెళ్లేవాడు. ఆ సమయంలో మహ్మద్‌బాషా స్నేహితుడు షోయబ్‌కు ఇందిరమ్మకాలనీకి చెందిన ముబారక్ అనే వ్యక్తి మధ్య గొడవ జరిగింది. ఆ విషయంలో మృతుడు మహ్మద్‌బాషా తన స్నేహితునిపై దాడిని అడ్డుకున్నాడు. అప్పటి నుంచి ఇరువురి మధ్య మనస్పర్థలు వచ్చాయని తెలిపారు. ఇటీవల జరిగిన కమలాపురం ఉరుసులో కూడా ఘర్షణకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి 10 గంటలకు మహ్మద్‌బాషా అతని స్నేహితులు షోయబ్, జాఫర్‌లు వారి వీధిలో కూర్చుని ఉండగా.. ముబారక్, నూర్, యూనస్‌తో పాటు కొంతమంది యువకులు వచ్చి గతంలో జరిగిన సంఘటన మనసులో పెట్టుకుని గొడవపడ్డారు. దీంతో వీధిలోని పెద్దమనుషులు సర్దిచెప్పి పంపించారు. అయితే మళ్లీ సోమవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో కొంతమంది యువకులు మహ్మద్‌బాషా ఇంటి వద్దకు వచ్చి గట్టిగా తలుపుకొట్టారు. బయటకు వచ్చిన మహ్మద్‌బాషా తండ్రిపై మద్యం మత్తులో దాడికి పాల్పడగా.. మహ్మద్‌బాషా అడ్డుకున్నాడు. ఇదే అదనుగా అప్పటికే మారణాయుధాలతో వచ్చిన ఆ యువకులు మహ్మద్‌బాషాను అత్యంత కిరాతకంగా కత్తులతో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంను కూడా ఏర్పాటు చేశామని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ రామక్రిష్ణ, ఎస్ఐ హృషికేశవరెడ్డి పాల్గొన్నారు.

మా పోరాటానికి మీ ఓటు కలిస్తే న్యాయం

● డాక్టర్ వైఎస్ సునీత

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 30: దివంగత నేత వైఎస్ వివేకానందరెడ్డికి జరిగిన అన్యాయం మీకందరికి తెలుసు. పోరాటం చేస్తున్నాం, అందుకు మీ సహకారం అందించాలి తమ పోరాటానికి అమూల్య ఓటు కలిస్తే న్యాయం జరుగుతుందని వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తప్పు చేయాలి అనుకునే వారికి కూడా వెన్నులో భయం పుడుతుందన్నారు. ఒక్క మన ప్రాంతంలోనే కాదు ఎక్కడ ఎవరు తప్పు చేయాలన్నా.. వ్యవస్థ అనేది ఒకటి ఉందని నిలదీసే ప్రజలు ఉన్నారన్నారు. మీరు న్యాయం వైపు ఉంటారా.. అన్యాయం వైపు ఉంటారా ఆలోచన చేయండి. తన సోదరి షర్మిల ధర్మం వైపు నిలబడింది, ఆమెను గెలిపించాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున వైఎస్ షర్మిలకు హస్తం గుర్తుపై, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ తరపున కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న గాలి చంద్రశేఖర్‌కు కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే పాలగిరి, గోనుమాకులపల్లె, వీరపునాయునిపల్లె, సంగాలపల్లె, గంగిరెడ్డిపల్లె, ఉరుటూరు, కీర్తిపల్లె, పాయసంపల్లె తదితర గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కడప పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జండా, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ జండాలు ఎగరడం తథ్యమన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వాల పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్ సునీత

వైభవంగా రథోత్సవం



ముక్తిరామలింగేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరుటౌన్, ఏప్రిల్ 30: రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వర ఆలయంలో స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సైకత లింగానికి మహన్యాసక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి, చండీమాతకు, ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. గంగరాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి రథంపై కొలువుదీర్చారు. పురవీధుల్లో శివనామస్మరణలతో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. దారి పొడవునా చెక్కభజన, కోలాటం, నర్సరావుపేట తీన్‌మార్ తప్పెట్లు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి రథోత్సవం జరిగింది.

మధ్యాహ్నం రామేశ్వరం మోరీల వద్ద రథోత్సవాన్ని నిలిపి సాయంత్రం రథోత్సవం కొనసాగింది. దారివెంట భక్తులు స్వామివారికి కాయాకర్పూరం సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీలో చేయి కోసుకున్న విద్యార్థి

వేంపల్లె, ఏప్రిల్ 30: ఇడుపులపాయ హాస్టల్ గదిలో చేతితో కిటికీ అద్దాలను కొట్టి చేయికోసుకున్న ఘటన ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మంగళవారం చోటు చేసుకుంది. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి కుటుంబ సమస్యల కారణంగా హాస్టల్‌లోని కిటికీ అద్దాలకు బలంగా కొట్టి చేతికి గాయం చేసుకున్నాడు. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్ : వీసీ



పరీక్షలను తనిఖీ చేస్తున్న వీసీ చింతా సుధాకర్

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 30: వైవీయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్ అయినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డిగ్రీ పరీక్షలను వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రహ్మంగారిమఠం, పుల్లారెడ్డిపేట డిగ్రీ కళాశాలలను తనిఖీ చేయగా, కాపీలు రాస్తున్న నలుగురు విద్యార్థులను డీబార్ చేశారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు కల్పించాలన్నారు. లోటుపాట్లకు తావిస్తే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 8 మంది విద్యార్థులు డీబార్ అయినట్లు ఈశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

మహిళ ఆత్మహత్య

ముద్దనూరు, ఏప్రిల్ 30: మండల పరిధి కొర్రపాడు గ్రామంలో మోహూరి అంజలి(32) అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ఆయన వివరాల మేరకు... కొర్రపాడు గ్రామానికి చెందిన మోహూరి అంజలి మూడు నెలలుగా అనారోగ్యంతో మానసికంగా బాధపడుతోంది. ఈ నెల 28న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందులో మాత్రలు కలిపి తాగింది. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రైవేటు ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వృద్ధుడు

చెన్నూరు, ఏప్రిల్ 30: మండలంలోని పులివెందుల బైపాస్ రోడ్డులో జేసీబీ మెకానిక్ షెడ్డు వేపచెట్టు కింద 75 సంవత్సరాల వృద్ధుడు మృతి చెందాడు. ఇతను ఒంటిపై నసెంరంగు లుంగీ, టవల్ ఉందని, కొద్ది రోజులుగా శాటిలైట్ సిటీ, అలంఖాన్‌పల్లె వద్ద భిక్షాటన చేస్తూ మతి స్థిమితం లేకుండా తిరిగేవాడని, వడదెబ్బతో మృతి చెందినట్లు ఆ ప్రాంత వాసులు చెబుతున్నారని పోలీసులు తెలిపారు.

కేజీసెట్ -2కే24కి ఏర్పాట్లు పూర్తి

● నేటి నుంచి కేజీసెట్ ప్రారంభం

సికెదిన్నె, ఏప్రిల్ 30: కేజీసెట్ 2కే24కి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. స్థానిక కేఎస్ఆర్ఎం, కేఎల్ఎం ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా మే 1 నుంచి 3వ తేది వరకు నిర్వహించే కేజీసెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆన్‌లైన్‌లో పరీక్షలు రాసేందుకు అభ్యర్థుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ పరీక్షను ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రెండు విడుతల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాల నుంచి 5,500 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని, రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఉంటే స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా అప్పటికప్పుడే పరీక్షకు హాజరు కావచ్చని సెట్ కన్వీనర్ కిశోర్‌కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంసెట్ తరహాలో నిర్వహించే ఈ పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబుళరెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ నాగేశ్వరప్రసాద్, కేఎల్ఎం ప్రిన్సిపల్ ఎంవీ రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాల కట్టడికి చర్యలు చేపట్టాలి

● అభ్యర్థుల ఖర్చుపై ప్రత్యేక నిఘా

● అధికారులకు ఎన్నికల పరిశీలకులు కునాల్ సిల్కి ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు

పులివెందుల టౌన్, ఏప్రిల్ 30: ఓటర్లను ప్రలోభాలు పెట్టే చర్యలను కట్టడి చేయాలని ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు కునాల్ సిల్కి ఆదేశించారు. తనిఖీల పేరుతో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. మంగళవారం పులివెందుల ఆర్వో కార్యాలయంలో ఎన్నికల బరిలో నిలిచిన 27 మంది అభ్యర్థులకు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు యంత్రాంగం చేపట్టిన చర్యలను సమీక్షించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఇప్పటికి గుర్తించి శిక్షణ కూడా ఇచ్చామన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతుల కల్పనతో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక దృష్టిపెట్టి భద్రతపరంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులంతా నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఈవీఎంలను భద్రపరిచే తరగతి గదిలో చేస్తున్న ఏర్పాట్లను, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, ఎలక్ట్రికల్ పరంగా ప్రత్యక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు తెలియజేసేలా పాత్రికేయులకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటుచేస్తామన్నారు. ఎన్నికలబరిలో నిల్చున్న అభ్యర్థులు కూడా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వో వెంకటేశులు, డీఎస్పీ వినోద్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిన్న అలా... నేడు ఇలా..?!



ఆదివారం టీడీపీలో చేరిన కుడమలూరు వాసులు

రాజంపేట, ఏప్రిల్30: రాజకీయాల్లో ఎవరు ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎవరికీ అంతుచిక్కనిది. నిన్న ఒకరి ఆధ్వర్యంలో పార్టీలో చేరితో నేడు మరొకరి ఆధ్వర్యంలో మరొక పార్టీలోకి జంప్ అవుతుంటారు. పెద్దపెద్ద నేతలకే ఈ ఒంగుడు దూకుడులు తప్పడంలేదు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఎన్నో వింతలు, విశేషాలు జరుగుతుంటాయి. ఈ కోవలో ఒంటిమిట్ట మండలం కుడమలూరు గ్రామంలో ఆదివారం టీడీపీ ఎన్నికల మండల ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి బీసీ నేత వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు తదితర సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఆ గ్రామస్థులందరూ టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. టీడీపీ అభ్యర్థి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు ప్రకటించారు. ఇంతలో ఏమైందో ఏమో కానీ అదే గ్రామస్థులు వైసీపీ నేత, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాధరెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాధరెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైసీపీలో చేరారు. సుమారు 300 ఓటర్లు ఉండే ఒకే సామాజిక వర్గీయులంతా రెండు రోజుల్లోనే ఇరు ప్రధాన పార్టీల్లోకి మారడం ముక్కున వేలుసుకున్నట్లైంది.





మంగళవారం వైసీపీలో చేరిన కుడమలూరు వాసులు

తండ్రి ఆశయమూ తుంగలోకే...

నాన్న నిర్మించాడు... తనయుడు వదిలేశాడు ● తుప్పుపడుతున్న ప్లాంట్లు

● పైపులైన్లు మట్టి పాలు... నిధులు నీళ్లపాలు


● మదనపల్లెలో మొదలైన నీటి సమస్య



చిప్పిలి గుట్టపై నిర్మించిన నీటిశుద్ధి కేంద్ర సముదాయ భవనం

మదనపల్లె, ఏప్రిల్ 30: 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా, రాజకీయ వారసుడినై నాన్న ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటా, ఆయన చేపట్టిన పథకాలను కొనసాగిస్తా. వాటిని పూర్తి చేసి తండ్రీ తనయులం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతామని' ప్రగల్భాలు పలికి, అధికారం చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన పూర్తయినా వైఎస్ హయాంలో చేపట్టిన పథకాల్లో ఒక్కటీ పూర్తి చేయలేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలే కాదు, ఆయన చేపట్టిన ఒక్క పథకమూ ముందుకు కదల్లేదు. మళ్లీ అధికారం కోసం వెంపర్లాడుతూ ఇవే హామీలు గుప్పిస్తూ మరోసారి ప్రజలను బురిడీ కొట్టించాలని జగన్ ముందుకొస్తున్నారు. వైఎస్ వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జగన్ ఆయన చేపట్టిన పథకాలను పూర్తిచేయడంలో విఫలమయ్యారు. ఇందుకు నిదర్శనమే మదనపల్లెలోని తాగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు. మదనపల్లె పట్టణ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవాతో పాటు రెండు సమ్మర్‌స్టోరేజీ(ఎస్ఎస్) ట్యాంకులను పూర్తి చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో వాటి మొరవలు కూడా పూర్తిచేయలేదు. ఎస్ఎస్ ట్యాంకుల ఆధారంగా నిల్వ చేసిన నీటిని పంపింగ్ చేసి శుద్ధి చేసి పట్టణ ప్రజలకు సరఫరా చేయడానికి ఉద్దేశించిన రెండు ట్రీట్‌మెంట్ ప్లాంట్లు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపడితే, వాటిని పూర్తి చేయడంలో ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్ వైఫల్యం చెందారు. నాటి ఎన్నికల సమయంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్లను పూర్తి చేసి వినియోగంలోకి తెస్తానని హామీ ఇచ్చినా పూర్తి చేయలేదు. దీంతో ట్రిట్ మెంట్ ప్లాంట్లు సహా వీటి నుంచి పట్టణానికి నీటిని సరఫ రా చేయడానికి ఏర్పాటు చేసిన 30 కి.మి.మేర పైపులైన్లు నిరుపయోగంగా మారా యి. ఈ క్రమంలో వీటి నిర్మాణానికి వెచ్చించిన రూ.100 కోట్లకుపైగా నిధులు మట్టిపాలవుతున్నా యి. అటు ఎస్ఎస్ ట్యాంకు మొరవ పనులు, ఇటు ట్రీట్‌మెంట్ ప్లాంటు పనులు తిరోగమనిస్తుండగా, నడకలో నత్తలతో పోటీ పడుతున్నాయి. పనులు చేపట్టి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయడం లేదు. నవ్విపోదు రుగాక మాకేంటీ అన్న రీతిలో అటు హంద్రీ-నీవా అధికారులు, ఇటు ప్రజారోగ్య శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా కళ్లెదుటే వర్షపునీరు వృథాగా ఏటిపాలవుతుండగా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు తుప్పుపడుతున్నాయి.

మదనపల్లె మండలం చిప్పిలి, గుట్టకిందపల్లె ఎస్ఎస్ ట్యాంకుల్లోని నీటిని శుద్ధి చేసి పట్టణ ప్రజలకు సరఫరా చేయడానికి 2007లో చేపట్టిన పనులు 2011లో పూర్తయ్యాయి. వీటిని చిప్పిలి వద్ద బెంగళూరురోడ్డు పక్కన, పుంగనూరురోడ్డులోని గుట్టకిందపల్లె గుట్టలపై నిర్మించారు. రూ.40 కోట్ల హడ్కో నిధులతో వీటిని ప్రజారోగ్యశాఖ చేపట్టింది. రెండుట్రీట్‌మెంట్ ప్లాంట్లు, అక్కడి నుంచి గ్రావిటీతో పట్టణానికి నీటి సరఫరాకు రెండడుగుల వ్యాసంతో పైపులైన్, నాలుగు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు. గుట్టలపై నిర్మించిన ప్లాంట్లు, సంపులతో మూడు స్టేజీల్లో నీటిని శుద్ధిచేసి, పంపేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు. వీటని చేపట్టి పదేళ్లపై బడడంతో యంత్రాలు తుప్పుపట్టిపోగా, భూమిలోని పైపులైన్ పనితీరు ప్రశ్నార్థకంగా మారింది. ఇక గుట్టలపై నిర్మించిన భవనాలు వినియోగంలోకి రాకముందే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఊరికి దూరంగా ఉన్న వీటిపై పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడంతో ఆకతాయిలు తలుపులు, కిటికీలు, అందులోని పైపులు, విద్యుత్తు వ్యవస్థను ధ్వంసం చేశారు. ఇవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. నీటిని పంపింగ్ చేసే దశలో రెండో భాగమైన ఎస్ఎస్ ట్యాంకుల్లో ఇన్‌టేక్ వెల్ నిర్మాణం, అక్కడి నుంచి గుట్టలపైన గల ప్లాంట్లకు నీటిని సరఫరా చేసే పైపులైన్ ఏర్పాటు చేయాల్సివుంది. వీటికోసం 2019లో హడ్కో రూ.4.50కోట్లతో టెండర్లు పిలిచింది. ఈక్రమంలో చిప్పిలి ఎస్ఎస్ ట్యాంకులో నిర్మాణం పూర్తికాగా, గుట్టకిందపల్లె ట్యాంకులో వెల్ నిర్మాణం పునాది దశకే పరిమితమైంది. ఈ రెండు ట్యాంకుల నుంచి పట్టణానికి నీటిని సరఫరా చేసే వ్యవస్థలో భాగంగా వివిధ స్థాయిల్లో 30 కి.మి.పైపులైన్ మట్టిలో కలసిపోతోంది. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రజాధనం వృథా కావడమే కాదు, ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయి దిష్టి బొమ్మలుగా దర్శనమిస్తున్నాయి. వీటిని పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అమృత్ పథకం-2లో రూ.30కోట్లు మంజూరు చేసినా క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి.



నిరుపయోగంగా మారిన నీటిశుద్ధి వ్యవస్థ



తుప్పుపడుతున్న నీటిశుద్ధి ప్లాంటు

జగన్ పాలనలో ప్రైవేటు మయం

● చూపంతా అద్దె బస్సుల పైనే

● విలీనమైనా కానరాని పురోగతి

● ఇదీ ఆర్టీసీ పై జగన్మాయ

కడప (మారుతీనగర్) ఏప్రిల్ 30: ఆర్టీసీ అంటేనే ప్రగతి రథచక్రాలు లోగోతో కళకళలాడేది. అయితే జగన్ పాలనలో ప్రగతి రథచక్రాలు తిరోగమనం చెందాయి. ఆర్టీసీని ప్రైవేటు పరం చేయాలనే తలంపుతోనే ప్రభుత్వంలోకి విలీనం చేశారని జగన్ పై ఇప్పటికీ కార్మిక సంఘాలు గుర్రుమని ఉన్నాయి. ఎంతో ఖ్యాతి గాంచి సురక్షిత ప్రయాణానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆర్టీసీకి గిన్నిస్ బుక్‌లో చోటు దక్కిందంటే అతిశయోక్తి కాదు. నిత్యం లక్షలాది మంది ప్రయాణీకులను గమ్యస్థానానికి చేర్చడంలో ఉద్యోగులు, కార్మికుల కృషి ఎనలేనిదని ఎండా, వానా, చలి, పగలూ, రాత్రి అనే తేడా లేకుండా వారందించే సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడుతుంటారు. ఇంత ఖ్యాతిగాంచిన సంస్థ జగన్ పాలనలో తిరోగమనంలోకి నెట్టివేయబడిందన్న ఆరోపణలున్నాయి. ఏదేమైనా జగన్‌రెడ్డి పాలనలో చెప్పే దానికి చేసేదానికి పొం తనే వుండదు. మాటలతో కోటలు కట్టడంలో పావలా యాక్షన్‌కు వంద రూపాయల నటన చేయడంలో అందరినీ మించి పోయారు. ఏదేని బస్సు 10 లక్షల కిలోమీటర్లు తిరిగితే కాలం చెల్లిన బస్సుగా సంస్థ పరిగణించేది. కాలగ మనంలో 2020 జనవరి 1న సీఎం జగన్ ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేశారు. అప్పటి నుంచే ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులుగా మారారే తప్ప వారికి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల్లా అందే సదుపాయాలు అందని ద్రాక్షలా తయారైంది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర నిరాశలో సేవలందిస్తూ వైసీపీ సర్కార్‌పై తీవ్ర వ్యతిరేక భావంతో వున్నట్లు తెలిసింది. 10 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను కాలం చెల్లినవిగా గుర్తించే విధానాన్ని జగన్ ప్రభుత్వం వాటి కాల పరిమితిని 14 లక్షలకు కిలోమీటర్లకు పొడిగించినట్లు తెలిసింది. అంతటితో ఆగకుండా కాలం చెల్లిన బస్సులకు ఇంజన్, బాడీని మార్చి మసి పూసి మారేడు కాయను చేసినట్లుగా పాత బస్సులకు రంగులద్ది కొత్తవిగా చిత్రీకరించడం పరిపాటిగా మారింది. పైపెచ్చు కొత్త బస్సుల కొనుగోలుకు తిలోదకాలిచ్చి సుమారు 10వేల పైచిలుకు అద్దె బస్సులను తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ లెక్కన కేవలం 600 కొత్త బస్సులను మాత్రమే ఆర్టీసీ తరపున కొనుగోలు చేసినట్లు సమాచారం. విలీనం తర్వాత ఆర్టీసీని ప్రైవేటు పరం చేయాలనే ధ్యాస తప్ప సంస్థను పురోగతి బాట పట్టించాలనే ఆలోచన వైసీపీ సర్కార్‌కు లేదనేది నగ్నసత్యం. ఇదిలావుండగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఒక బస్సు కొనుగోలు చేస్తే ఆ బస్సు వలన ఏడుగురికి ఉద్యోగాలు లభించేవి. (ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు కండక్టర్లు, ఇద్దరు మెకానిక్‌లు, ఒక అప్రెం టీస్) దీంతో నిరుద్యోగ సమస్య కొంత మేర కైనా తీరగలిగేది. జగన్ పాలనలో అద్దె బస్సులకు ప్రాధాన్యత ఇస్తుండడంతో ఆయా అద్దె బస్సుల ఓనర్లు మాత్రమే లాభ పడుతున్నారనే ఆరోపణలున్నాయి. అద్దె బస్సుల వలన (ఒక డ్రైవర్, ఒక క్లీనర్) నామ మాత్రపు ఉద్యోగులుగా (రెస్పాన్స్‌బిలిటీ) సేవలందిస్తున్నారు. ఏది ఏమైనా ఆర్టీసీని పూర్తిగా ప్రైవేటు బస్సులతో నింపేలా జగన్ సర్కార్ పావులు కదుపుతోంది. పేరుకే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేసిందే తప్ప చూపంతా అద్దె బస్సుల సంఖ్యను అమాంతం పెంచడంపైనే శ్రద్ధ కనబరుస్తోందనే విమర్శలున్నాయి.





విలీనమైనా కానరాని పురోగతి

ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేసి అందులో పనిచేసే కార్మికుల బతుకులను మారుస్తామని గత ఎన్నికల ముందు జగన్‌రెడ్డి చిలక పలుకులను నమ్మిన కార్మికుల ఏక పక్షంగా ఓట్లు వేసి వైసీ పీని గెలిపించారు. వారి కిచ్చిన హామీ మేరకు విలీనమైతే చేశారే గానీ గతంలో కార్మికుల కు అందే పలు రకాల సదుపాయాలకు మంగళం పలికారు. వచ్చే పదేళ్లలో ఆర్టీసీలో సగం బస్సులు అద్దె బస్సులున్నా ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి లేదు. ఇప్పటికే ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సుల సంఖ్య సుమారు 4వేలకు పైగా వుండగా ఆ లెక్కన 10లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సుల సంఖ్య 6వేలకు పైగా వున్నట్లు సమాచారం.

కడప రీజియన్ పరిధిలో (కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్) 2019లో ఆర్టీసీ తీరు ఇలాఉంది.

● కడప రీజనల్ పరిధి డిపోల ద్వారా 589 సంస్థ బస్సులుండగా అద్దె బస్సుల సంఖ్య 213, అప్పట్లో రోజువారీ 2.27 లక్షల కిలోమీటర్లు తిరిగేవి. దీంతో రోజువారీ ఆదాయంగా 79.50 లక్షల ఆదాయం సమకూరేది.

● ఆ లెక్కన 2024 ఏప్రిల్ నాటికి ఆర్టీసీ బస్సుల సంఖ్య 333 వుండగా అద్దె బస్సుల సంఖ్య 214గా వుంది. ఆ లెక్కన రోజుకు 2.18 కిలోమీటర్లు తిరుగుతుండగా ఆదాయంగా రోజుకు 95.77 లక్షల రూపాయలు సమకూరుతున్నట్లు తెలిసింది.

బావ చెబితే సరే...

అబ్బ.. బంగారు రెడ్డే... !

● వైసీపీ నేతే ఫార్‌వర్డ్ బ్లాక్ అభ్యర్థి

● ఎమ్మెల్యే బరిలో బావకు పోటీగా బామ్మర్ది






నామినేషన్ వేస్తున్న పి.మునిరెడ్డి బంగారు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 30: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఫార్‌వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ఇతను ఎవరో కాదు వైసీపీ నేత, ప్రొద్దుటూరు రెండో ఎమ్మెల్యేగా పేరొందిన మున్సిపల్ రెండో వైస్‌చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అలియాస్ బంగారు రెడ్డి. బావ కళ్లల్లో ఆనందం చూడాలనుకునే మొదటి వ్యక్తి. బావ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కృష్ణుడైతే బావమరిది బంగారురెడ్డి అర్జునుడు. ఇది ప్రొద్దుటూరు ప్రజలందరికీ తెలిసిన సత్యం. కానీ పాత కోట బంగారు మునిరెడ్డి అలియాస్ బంగారురెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే బరిలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. నిన్నటి వరకు ఆయన వైసీపీ తరపున బావ రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి ప్రచారం చేశాడు. నామినేషన్లు ముగిసి ఉపసంహరణ ప్రక్రియ పూర్తవడం, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున అభ్యర్థిగా ఖరారవడంతో ఆయనకు సింహం గుర్తు కేటాయించారు. అధికార వైసీపీలో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా వుండి ఆయన మరో పార్టీకి పోటీ చేయడంపై ప్రొద్దుటూరు ప్రజల్లో ఆసక్తిదాయకమైన చర్చజరుగుతోంది. రేపటినుంచి ఆయన సింహం గుర్తుపై ప్రచారం చేస్తాడా లేదా వైసీపీ ఫ్యాను గుర్తుకు ఓటేయమని అడుగుతాడా అని చర్చ సాగుతోంది. అయితే ఏజెంట్లకు, ఎన్నికల అకౌంట్, వాహనాల సంఖ్యకు, బావకు సహకరించే అవకాశం ఉందని ఎన్నికల విశ్లేషకులు భావిస్తున్నారు. బంగారు రెడ్డి నామినేషన్ వేయడంలో ఇదే మతలబని చర్చనీయాంశమైంది.

ప్చ్...పనిచేయలా..

ఆత్మీయ సమావేశాల్లో ఎదురవుతున్న ప్రశ్నావళి

తలలు పట్టుకుంటున్న నేతలు ● ఇంటికెళ్లి బుజ్జగింపులు



కడప, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): 'అంతా మనదే పైచేయి ఉండాలి. ఎవరూ ప్రశ్నించకూడదు, ప్రశ్నించే వారిని డబ్బుతో కొందాం. ఆయా వర్గాల్లోని ఓ నేతకు తాయిళాలు ప్రకటిద్దాం. కిందిస్థాయి నేతలు, ప్రజలకు మందు, విందు ఏర్పాటు చేద్దాం. మనం ఏం చెబితే అదే జరిగేలా ఏర్పాటు చేద్దాం. ప్రజలు మరోపార్టీలో చేరకుండా చూద్దాం. ఇందుకు ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేద్దాం. మన మీడియాను తప్ప మిగిలిన వారు ఎవరినీ రానివ్వద్దు'. ఇదీ పులివెందులలో వైసీపీ సాగిస్తున్న రాజకీయం. వారు అనుకున్నట్లుగానే సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎంత పకడ్బందీగా సమావేశాలు ఏర్పాటు చేసినా ఆయా వర్గాల్లోని కొందరు ప్రజలు మాకేం చేశారంటూ నేతలను ప్రశ్నిస్తున్నారు. కొందరినే అందలం ఎక్కించి మిగిలిన వారిని వదిలేస్తున్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో ఉంటూ వివరాలు సేకరిస్తూ ఎంతో సేవ చేశాం. అయినా మమ్మల్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కనీసం మా ఏరియాకు ట్యాంకర్ నీళ్లు కూడా తెప్పించుకోలేకపోతున్నాం. సమస్య పరిష్కారం కోసం వచ్చేవారికి ఏమీచేయలేకపోతున్నాం. దీంతో మా బలం కూడా చేజారిపోయింది. నమ్ముకున్న వారికి ఉద్యోగాలు ఇప్పించుకోలేకపోయాం. ప్రచారంలో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది టీడీపీ వైపు చూస్తున్నా వారిని ఆపలేకపోతున్నాం. ఎన్నికలు వచ్చాయని ఇలా సమావేశాలు ఏర్పాటుచేసి మీకు అదిచేస్తాం, ఇది చేస్తాం అంటున్నారు, ముందు తమకు ఏం చేశారో చెప్పాలని సమావేశాల్లో బడానేతలను ప్రశ్నించారు. వారు అడిగే ప్రశ్నలకు పెద్ద నేతలు తలలు పట్టుకుంటున్నారు. దీంతో ఇంటింటికీ వెళ్లి బుజ్జగిస్తున్నారు. నేత స్థాయిని బట్టి లక్ష నుంచి ఐదు లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తికాగానే మీరు అడిగింది తప్పకుండా నెరవేరుస్తామంటూ హామీలిస్తున్నట్లు సమాచారం. ఇంటి స్థలం కావాలా, డబ్బు కావాలో చెప్పండి అంటూ మరికొందరికి ఎరవేస్తున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ప్రశ్నిస్తున్నారని ఆయా వర్గాల నేతలకు క్లాస్ తీసుకుంటున్నట్లు సమాచారం.

ఇవి కన్పించలేదా...?



ఇళ్లకు ఉన్న స్టిక్కర్లు

ముద్దనూరు ఏప్రిల్30: ముద్దనూరులో ఎన్నికల కోడ్ అధికారులకు పట్టనట్లుంది. ఎక్కడే గానీ పార్టీ గుర్తులు, పేర్లు, రంగులు, జెండాలు ఉండకూడదన్న ఎన్నికల నిబంధనలున్నాయి. ముద్దనూరు టౌన్ జెండామాను వీధి, రైల్వే గేట్ల సమీప ఇళ్లు, హౌసింగ్ కార్యాలయం సమీపంలోని వీధిలో ఇళ్లకు అతికించిన జగన్ బొమ్మతో కూడిన మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు కన్పిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలై దాదాపు నెల రోజులు కావస్తున్నా అధికారులకు అవి కన్పించలేదా అన్న విమర్శలు వస్తున్నాయి.

నీడ దొరికేతే చాలు.. పరుగో పరుగు...



సిరివరంలో చెట్టు నీడకు చేరిన కార్యకర్తలు

పెనగలూరు, ఏప్రిల్ 30: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, పౌరులు, ప్రజలు సైతం చెట్టు కనిపిస్తే పరుగో పరుగని చెట్టు కిందికి వాలిపోతున్నారు. ఉదయం నుంచి ఎండ మాడు పగిలేలా మండిపోతుండడంతో నేతలు ఓటర్లు ఎండ వేడిమిని భరించేలేకపోతు న్నారు. ఓవైపు కాలే ఎండ మరో వైపు కారే చెమట, తీవ్రమైన దాహం ప్రజలను బేంబేలేతిస్తున్నాయి.

ఓటింగ్‌శాతం పెంచాలి : ఆర్ఓ



సెక్టోరియల్ అధికారులకు సూచనలిస్తున్న ఆర్ఓ

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 30: ఓటుహక్కు వున్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఓటింగ్ శాతం పెంచాలని మదనపల్లె నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో సెక్టోరియల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో వున్న వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాని కి రాలేని పక్షంలో వీరికి ఇంటి నుంచే ఓటు వేసే విధా నంపై ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందులో 85 ఏళ్ల వయస్సు పైబడిన వారు, 40 శాతం పైగా వైకల్యం వున్నవారు ఇంటి నుంచే (హోమ్ ఓటింగ్ విధానం) ఓటు వేయొచ్చన్నారు. తొలిసారిగా పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విధానం ప్రవేశపెడుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణలో ఈ విధానం ప్రవేశపెట్టారన్నారు. మదనపల్లె నియోజవర్గంలో 85 ఏళ్లు దాటిన 21 మంది, 31 మంది దివ్యాంగ ఓటర్లను గుర్తించామన్నారు. వీరి చిరునామాలు సేకరించామని, హోమ్ ఓటింగ్ విధానంలో పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, బీఎల్ఓ కలిసి ఇంటికి వెళ్లి బ్యాలెట్ పేపర్ తీసుకెళ్లి గోప్యత పాటిస్తూ వృద్ధులు, దివ్యాంగుల ఓట్లు పోలింగ్ చేయిస్తామన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు షెడ్యూల్ ప్రకారం హోమ్ ఓటింగ్ విధానం అమలు చేస్తామన్నారు.

ఫోటోను చూసి ఓటేయవచ్చు

మైదుకూరు, ఏప్రిల్ 30: ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు సంస్కరణలకు ప్రాధాన్యం ఇస్తోంది. పారదర్శక పోలింగ్‌కు అవసరమైన చేర్పులు, మార్పులు తీసుకువస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సైతం ప్రత్యేకతలు తీసుకుంది. ప్రజలు ఏవరికి ఓటు వేశామనేదీ తెలుసుకునేందుకు వీవీ ప్యాట్‌లు వినియోగించనుండడం, దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక వాహన సదుపాయం, అభ్యర్థి ఫొటో చూసి ఓటు వేసే అవకాశం కల్పించింది. ఈవీఎంలో అభ్యర్థి పేరు, గుర్తు సహా ఫొటో ఉంటుంది. నోటా వద్ద మాత్రం ఫొటో స్థానం ఖాళీగా ఉంటుంది.

'పోలింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకం'



శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అబ్జర్వర్స్, కలెక్టర్

రాయచోటిటౌన్, ఏప్రిల్30: పోలింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నమయ్య జిల్లా ఎన్నికల అబ్జర్వర్స్ ఓంప్రకాశ్ బంకర్, మన్నికేరి కవిత, వైభవ్‌శుక్ల సూచించారు. మంగళవారం స్థానిక సుధా కన్వెన్షన్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్లకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణలో వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలను మైక్రో అబ్జర్వర్‌లు తప్పనిసరిగా పాటించాలన్నారు. వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏం చేయాలనే అంశంపై ఇప్పటి నుంచే స్పష్టత ఉండాలన్నారు. మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండి అభ్యర్థులు ఖర్చు చేసే డబ్బు మొత్తం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లలో నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు అంకిత భావంతో పనిచేసి సజావుగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తుందని, అబ్జర్వ ర్లకు కేటాయించిన బాధ్యతలను నమ్మకంతో చేయాలని, సందేహా లు, సమస్యలుంటే వెంటనే తెలియజేసి పరిష్కరించుకోవాల న్నారు. కార్యక్రమంలో జిల్లాలోని మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

రాచమల్లును ఇంటికి పంపండి

గెలుపే లక్ష్యంగా సాగుతున్న కలయికలు ● దూసుకుపోతున్న వరద ప్రచారం ● టీడీపీ కార్యకర్తల్లో పెరిగిన జోష్





వరదరాజులరెడ్డి, కొండారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న కాకిరేనిపల్లె గ్రామస్థులు, వస్త్రభారతి ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 30 : ప్రొద్దుటూరులో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులైన నంద్యాల వరదరాజులరెడ్డి చదిపిరాళ్ళ భూపేశ్‌రెడ్డి ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం మండల పరిధి లోని కాకిరేనిపల్లె,రంగసాయి పురం ,చౌటపల్లె గ్రామాలలో వరదరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణరెడ్డివిస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను సైకిల్‌గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోడెల బాబులరెడ్డి ,కాకిరేని పల్లె మార్తల లక్ష్మీనారాయణరెడ్డి, గురుమోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ గురివిరెడ్డి, పోలకల ఈశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి రంగసాయి పురంనుంచి లక్ష్మీరెడ్డి, చిలకల గురుమోహన్‌రెడ్డి,భూమిరెడ్డి,నారాయణరెడ్డి,చౌటపల్లె మార్తల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాగార్జునరెడ్డి గురజాల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న వరద కుమార్తెలు, కోడలు భూపేష్‌సతీమణి



సోములవారిపల్లె ప్రచారంలో పాల్గొన్న నంద్యాల గోవర్ధన్‌రెడ్డి



రాజుపాలెం..కొట్టాలలో కొండారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారు

రాచమల్లును ఇంటికి పంపండి..: రాచమల్లు ప్రసాద్ రెడ్డిని వచ్చేఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపాలని 5 వవార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. 5 వవార్డు ప్రచారంలో ఇంటింటికి వెళ్ళి టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డిని ఎమ్మెల్యేగా భూపేశ్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు.

మహిళలకు సంక్షేమ పథకాలు..: టీడీపీ ప్రభుత్వం వస్తే మహిళలకు 19 ఏళ్ళనుంచి 59 ఏళ్ళ లోపు వాళ్ళందరికి నెలకు 1500 వంతున ఆడబిడ్డకు సహాయం అందిస్తారన వరదరాజులరెడ్డి కుమార్తెలు అనురాధ, అరుణ, కోడలు మీనా, భూపేష్‌రెడ్డి సతీమణి జ్యోతి పేర్కొన్నారు. 5 వవార్డులో వారు కూటమి అభ్యర్థులైన వరదరాజులరెడ్డి భూపేష్‌రెడ్డిలను సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వరద మనుమరాళ్ళు కోమల్ వసంత చమేలి పాల్గొన్నారు.

వస్త్రవ్యాపారులకు అండగా వుంటా..: ప్రొద్దుటూరులో వస్త్ర వ్యాపారస్థుల కు అన్ని విధాలా అండగా వుంటానని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తపల్లె పంచాయతీ వస్త్రభారతిలో వ్యాపారులను కలిసి టీడీపీని గెలిపించమని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శివచంద్రా రెడ్డి, బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, నాగమునిరెడ్డి,నూర్జహన్ పాల్గొన్నారు.

ఈశ్వరరెడ్డినగర్ అభివృద్ధి పరుస్తాం..: ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా వరద రాజులరెడ్డిని సైకిల్‌గుర్తుపై ఓటేసి గెలిపిస్తే ఈశ్వర్‌రెడ్డినగర్‌ను అభివృద్ధి పరుస్తామనివరదసోదరుడు గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోములవారి పల్లె పంచాయతీ ఈశ్వర్‌రెడ్డినగర్‌లో యువకులతో ప్రచారం చేపట్టారు.

రాజుపాలెం..: మండల పరిధిలోని టంగుటూరు పంచాయతీలోని కొట్టాల గ్రామంలో మంగళవారం ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను తన తండ్రి వరదకు, ఎంపీ అభ్యర్థి భూపేశ్ రెడ్డికి సైకిలు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్‌రెడ్డి,కొట్టాల జగన్మోహన్‌రెడ్డి, శివారెడ్డి, మానికింది ఖాదర్‌బాషా, నాగయ్య నాయుడు, గోపల్లె లక్ష్మీనారా యణరెడ్డి, సానా వెంకటసుబ్బారెడ్డి, కాకర్ల సంజీవరెడ్డి, ధనిరెడ్డి పారాంజ నేయరెడ్డి ,కాసాసుంకిరెడ్డి, రాచంరెడ్డి శివశంకర్‌రెడ్డి, కాసా లింగారెడ్డి, తొండలదిన్నె కొండారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ క్రిష్టారెడ్డి, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 30: మేడే సందర్భంగా మైదుకూరురోడ్డులోని ఎస్సీజీ-1 చర్చి వద్ద బుధవారం రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టువీలర్స్ మెకానికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదట వసంతపేటలోని బుశెట్టి కల్యాణ మండపం నుంచి గాంధీరోడ్డు, టీబీరోడ్డు , శివాలయం రోడ్డు, మైదుకూరు రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు బైక్‌ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

నేటి నుంచి సమ్మర్‌క్యాంప్

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 30: కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ కేంద్రంలో బుధవారం నుంచి 13వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ సభ్యుడు రామమోహన్, శబరీస్ తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 7, 8, 9 తరగతుల విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ధ్యానం, శ్లోకం, నైతిక విలువలు, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.3,300, ద్వితీయ బహుమతి రూ.2,200, తృతీయ బహుమతి 1,100 అందజేస్తామని తెలిపారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

మైదుకూరు, ఏప్రిల్ 30 : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని జోన్ ఎన్నికల పరిశీల కుడు భానుదాస్ పాల్వే పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమాలు, నియమావళి, చట్టం తదితర విషయాలతో పాటు ఎన్నికల వ్యయంపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రతిదీ వ్యయం కింద వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం



జమ్మలమడుగు, ఏప్రిల్ 30: జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1986, 89 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. మంగళవారం పూర్వ విద్యార్థులు గండికోట హరిత రెస్టారెంట్‌లో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమ్మేళనంలో సుమారు 35 సంవత్సరాల అనంతరం పూర్వవిద్యార్థులు కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వీరిలో చాలా మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, తదితర శాఖలలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే కడప అభివృద్ధికి మలుపు

● టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి



అలిదెనలో ప్రచారం నిర్వహిస్తున్న భూపేష్‌రెడ్డి



కొండాపురంలో నిర్వహించిన ప్రచారంలో భూపేష్‌రెడ్డి

కడప, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ద్వారా కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను, పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, కమలాపురం, బద్వేలు, ప్రొద్దుటూరు నుంచి పోటీచేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా కడప జిల్లా అభివృద్ధికి మలుపు అవుతుందని కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కమలాపురం నియోజకవర్గంలోని వీరపునాయునిపల్లె మండలం, అలిదెన, ఈర్లపల్లె, కమలాపురం టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యకుమార్‌రెడ్డి, కొండాపురం మండలంలో బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డిలతో కలిసి భూపేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ విభజిత రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు గాడిలో పెట్టారన్నారు. 2019-2019 మధ్య కరెంటు, బస్సు చార్జీలు పెంచలేదని, నిరంతరం విద్యుత్ ఉండేదన్నారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, చెత్తసంపద కేంద్రాలు, పట్టణాల్లో రోడ్లు, పరిశ్రమలు ఏర్పాటుచేసేవారన్నారు. అన్న క్యాంటీన్‌లతో ఎంతోమందికి ఆకలి తీర్చేవారన్నారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించేవారన్నారు. అయితే జగన్ సీఎం అయిన తర్వాత వాటిని మార్చేశారన్నారు. కేవలం నవరత్నాలు అంటూ జనానికి మస్కా కొట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల నిధులను దారి మళ్లించి నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడ్డారన్నారు. ప్రతి ఇంటికి మేలు జరిగి ఉంటేనే ఓటు వేయాలని నంగనాచి మాటలు చెప్పిన జగన్ తన పాలనలో ఏ ఇంటికి ఎంత పన్నుల భారం మోపారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో రూ.300 వచ్చే కరెంటు బిల్లు,1000 చేరిందని, పన్నులు రూ.5000కు చేరుకున్నాయన్నారు. ఒకప్పుడు రూ.50తో వచ్చే మందు బాటిల్ ఇపుడు రూ.250 పెరిగిందని ధ్వజమెత్తారు. ఇలా అన్నింటిపై జగన్ పన్నులు బాదేసి నవరత్నాలతో రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తున్నారని మండిపడ్డారు. మరొక్క చాన్స్ ఇస్తే రాష్ట్రం అంధకారమేనన్నారు.

అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

బద్వేలు, ఏప్రిల్ 30: ఎన్నికలలో బద్వేలు అసెంబ్లీకి పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధ నలను తప్పక పాటించాలని ఎన్నికల పరిశీలకులు బానుదాస్ పాల్వే, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల ఏజంట్లను ప్రతి పోలింగ్ కేంద్రంలో నియమించుకోవాలన్నారు. ఎన్నికల వ్యయానికి, ప్రచారానికి అయ్యే ఖర్చులను దృష్టిలో ఉంచుకుని శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం తీసుకుంటున్న చర్యలను ఎన్నికల పరిశీలకునికి వివరించారు. .ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థులు , తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు

జమ్మలమడుగు, ఏప్రిల్ 30: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థి అల్లె ప్రభావతి మంగళవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆమె కలిసి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

టీడీపీ పథకాలపై పుట్టా విస్తృత ప్రచారం





చాపాడు...మొరాయిపల్లెలో ప్రచారం చేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్, టీడీపీలోకి చేరిన మైదుకూరు రవీంద్రనగర్ నివాసులతో పుట్టా

చాపాడు, ఏప్రిల్ 30: మండలంలోని మొరాయిపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రచారం చేశారు. ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఇప్పటికే రెండుసార్లు ఓడిపోయానని, ఇప్పుడు తనకు తప్పకుండా ఓట్లు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం, నిరుద్యోగులకు రూ.3 వేలు భృతి, జాబ్ క్యాలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పిచ్చపాటి గుణశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, గురివిరెడ్డి, నారపురెడ్డి, వీరశేఖర్‌రెడ్డి, మేకల బాబు, నాయబ్‌రసూల్, రామాంజనేయులు, అక్బర్ సలీం, అక్బర్‌వలీ, బాసుమియా పాల్గొన్నారు.

రవీంద్రనగర్ వాసులు టీడీపీలో చేరిక

మైదుకూరు, ఏప్రిల్ 30 :మండలంలోని నంద్యాలంపేట పంచాయతీ పరిధిలోని జేఆర్ రవీంద్రనగర్ ఎస్సీ కాలనీలో వైసీపీ నాయకులు పలువురు టీడీపీలోకి చేరారు. మంగళవారం వారు ప్రొద్దుటూరులోని టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ నివాసానికి చేరుకొని పార్టీలో చేరారు. కొరిగే శివ, నాగమయ్య వారి అనుచరులు టీడీపీలో చేరారు. ఈ నాయకులు పుట్టా ప్రసాద్, నేట్లపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం.. పుట్టా

బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 30 : మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా ఆదరించి గెలిపించాలని బి.మఠం మండల ఎన్నికల ప్రచార సమన్వయ కర్త పుట్టా ఆనంద్‌యాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని వీరభద్రాపురం, కొత్తఓబులరాజుపల్లె, టీజీపీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సారె రామానాయుడు, సాంబశివారెడ్డి, న్యాయవాది పట్టాభిరాముడు, సర్పంచ్ నారాయణ, అన్నపురెడ్డి సురేంద్రరెడ్డి, లింగాలదిన్నె ఓబుల్‌రెడ్డి, లగసాని గంగరాజు, పూజా శివాయాదవ్, పురుషోత్తంరెడ్డి, రఘు, ఎల్.రమణారెడ్డి, నరసింహ, రాఘవేంద్ర, భూమిరెడ్డి సుబ్బిరెడ్డి, గంగయ్య. గండి గురయ్య, నాగయ్య, సుబ్రమణ్యం, నాయక్, బోలా శ్రీను, గగ్గిర సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ నేత చెన్నయ్య, సురేంద్రయాదవ్, ఇటుకల విజయ్, రవీంద్ర, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేట..: ఒక్క అవకాశం కల్పిస్తే మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అభివృద్ధి చేస్తారని టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ఇన్‌చార్జి పుట్టా వెంకటస్వామి అన్నారు. మంగళవారం రావుల పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే పుల్లూరు పంచాయతీలోని పూసల కొట్టాలులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పుట్టా సుధాకర్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణరెడ్డి, ఏటూరు చంద్ర ఓబుళరెడ్డి, నాగశివారెడ్డి, బాలక్రిష్ణ, సుబ్బరాయుడు, రాము, శ్రీనివాసులు, సుమన్‌రెడ్డి, గోవిందు సుబ్బయ్య, ప్రతాప్‌రెడ్డి, నంద్యాల సుబ్బయ్య, హబీబ్, డాక్టర్ ఆసిఫ్, కమలాపురం గౌస్, పెండ్లిమర్రి హబీబ్, గంగులయ్య, తదితరులు పాల్గొన్నారు.



బి.మఠం..వీరభద్రాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న పుట్టా ఆనంద్‌యాదవ్





ఖాజీపేట.. రావులపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న పుట్టా వెంకటస్వామి, పూసలు కొట్టాలులో ప్రచారం నిర్వహిస్తున్న గ్రామస్థులు

ఉజ్వల భవిష్యత్తుకు పునాది మేనిఫెస్టో

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 30: ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు టీడీపీ, జనసేన మేనిఫెస్టో బాటలు వేస్తుందని జనసేన నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మేనిఫెస్టో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. బీసీలకు సబ్‌ప్లాన్ కింద నిధులు కేటాయించడం, ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయడం ద్వారా బీసీలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని ఆదరించాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 30: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నజీర్ మంగళవారం 6వ వార్డులో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 8 పథకాలతో ప్రజల ముందుకు వస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

షర్మిల పర్యటన జయప్రదం చేయండి

పోరుమామిళ్ల, ఏప్రిల్ 30 : షర్మిల పర్యటనను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కమలమ్మ పేర్కొన్నారు. బుధవారం కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల కాశినాయన, కలసపాడు, బికోడూరు, పోరుమామిళ్ల మండలాల్లో పర్యటన ఉందని ఈ పర్యటనకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హాజరై జయప్రదం చేయాలన్నారు. బుధవారం వంకమర్రి నుంచి పర్యటన ప్రారంభమవుతుందని మధ్యాహ్నం పోరుమామిళ్లకు చేరుకుని గాంధీ విగ్రహంసర్కిల్‌లో ప్రసంగం ఉంటుందన్నారు. అనంతరం బి.కోడూరు, గోపవరం, అనంతరం బద్వేలులో బహిరంగసభ ఉంటుందన్నారు.

రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పింది

జమ్మలమడుగు, ఏప్రిల్ 30: రాష్ట్రంలో వైసీపీ పాలన గాడి తప్పిందని ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని జమ్మలమడుగు జనసేన కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున సూచించారు. మంగళవారం జమ్మలమడుగు బీజేపీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ మేనిఫేస్టో ప్రజారంజక పాలనకు నిదర్శనమన్నారు. జమ్మలమడుగు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని కమలం గుర్తుపై, టీడీపీ పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డిని సైకిల్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

అరాచక పాలనను తరిమికొడదాం





బద్వేలు.. కుమ్మరకొట్టాలులో ప్రచారం చేస్తున్న బొజ్జ రోశన్న, గుంతపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జ రోశన్న, రితీశ్‌కుమార్‌రెడ్డి

బద్వేలుటౌన్ ఏప్రిల్ 30 : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనను తరిమికొడదామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు గుంతపల్లెలో ఇంటింటికి వెళ్లి కమలంగుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నరసింహానాయుడు, శివ, శివయ్యస్వామి, బసవిరమేష్, పట్టణాధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, మిత్తికాయల ప్రసాద్, చరణ్, రామమూర్తినాయుడు, ప్రసాద్‌నాయుడు, చెన్నక్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ అరాచకపాలనకు చరమగీతం పాడండి..: వచ్చే ఎన్నికల్లో వైసీపీ అరాచకపాలనకు చరమగీతంపాడాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరురోడ్ జాతీయరహదారిలోని కుమ్మరికొట్టాల ఎస్టీకాలనీ, తదితర కాలనీల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీచేస్తూ మీ అమూల్యమైన ఓటును కమలంగుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. టీడీపీ పట్టణఅధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, సింగరయ్య, బసవిరమేష్, ఆది లక్షుమ్మ, బుడిగిరామసుబ్బారెడ్డి, రామ్మూర్తినాయుడు, నరసిం హనాయుడు, ప్రసాదనాయుడు, జయరామనాయుడు, శివయ్యస్వామి, శివ పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలి..: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో లక్ష్మీపాలెం గ్రామానికి చెందిన చాటకొండు నరసింహారావు, సంజీవ్‌కుమార్, లక్ష్మీనారాయణ తదితరులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. సీనియర్ న్యాయవాది పీవీఎన్ ప్రసాద్, శ్రీను, నరసింహనాయుడు, శివయ్యస్వామి,ఎరయ్య, కుమార్ పాల్గొన్నారు.

బద్వేలు..: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో జనసేన ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న సతీమణి అరుణమ్మ, 10వ వార్డు ఇన్‌చార్జి ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రోశన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగసాని బుజ్జి, దద్దం వెంకటేశ్వర్లు, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ మున్నీసా, లక్ష్మీదేవి, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: బద్వేలు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం అతని సోదరుడు బొజ్జ చిన్నయ్య ఎన్నికల ప్రచారం చేశారు. మంగళవారం ఆయన మండలంలోని వెంకటరామాపురం రౌతుపల్లె, ఎస్సీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశినాయన..: రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సమన్యాయం దక్కుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వంకమర్రి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ అభ్యర్థి బొజ్జా రోశన్న కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ కరపత్రాలు పంచారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎం.రాజారెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌రెడ్డి, హుస్సేన్‌పీరా, బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి,రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మనోహర్‌రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్లూరు..: మండలంలోని వరికుంట, కలవాళ్లపల్లె, వరికుంట ఎస్సీ కాలనీ, అట్లూరు పంచాయతీల్లో మండల బీజేపీ అధ్యక్షుడు ఉప్పతి రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బద్వేలు బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్నను కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, తిరుపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపవరం..: ఇంటింట ప్రచారంలో భాగంగా ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి రోశన్నను గెలిపించండి అని ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న సతీమణి అరుణమ్మ అన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.రామసుబ్బారెడ్డి, కేశయ్య, సుబ్బరాయుడు, రమణయ్య, బాలచెన్నయ్య, ఎన్‌డీఏ కూటమి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బద్వేలు.. టీడీపీలోకి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న విజయమ్మ



కాశినాయన..వంకమర్రిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



గోపవరం... ఇంటింట ప్రచారం చేస్తున్న రోశన్న సతీమణి అరుణమ్మ

ప్రచార రథాల దహనంపై కేసు నమోదు

● ఏడుగురు వైసీపీ నాయకుల అరెస్టు ● కేసును స్వయంగా పర్యవేక్షించిన ఎస్పీ కృష్ణారావు ● వివరాలు వెల్లడించిన రాయచోటి డీఎస్పీ

పీలేరు, ఏప్రిల్ 30: భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) ప్రచార వాహనాల దహనం, ధ్వంసం ఘటనపై ఐపీసీ 307 కింద కేసు నమోదు చేసినట్లు రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్‌బాషా తెలిపారు. పీలేరు మండలం వేపులబైలు పంచాయతీ వరంపాటివారిపల్లె వద్ద బీసీవై పార్టీకి చెందిన రెండు ప్రచార రథాలను దహనం చేయడంతో పాటు మరో రెండు రథాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై మంగళవారం పీలేరు అర్బన్ సీఐ కార్యాలయంలో రాయచోటి డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. వేపులబైలు ఘటనలో ప్రైవేటు వ్యక్తులు ఎవరూ ఫిర్యాదు చేయలేదని, పీలేరు నియోజకవర్గ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ) అమలు నోడల్ అధికారి, పీలేరు ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి ఎన్నికల విధుల్లో భాగంగా ఫిర్యాదు చేశారన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు పీలేరు అర్బన్ స్టేషన్‌లో క్రైమ్ నెం.121/2024గా ఐపీసీ సెక్షన్లు 307, 341, 427, 435 కింద కేసు నమోదు చేశామన్నారు. ఎస్పీ కృష్ణారావు స్వయంగా కేసు నమోదు ప్రక్రియను పర్యవేక్షించారని డీఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో తమకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు పీలేరు మండలం కాకులారంపల్లెకు చెందిన వైసీపీ నాయకుడు కొత్తపల్లె సురేశ్ కుమార్‌రెడ్డి (కాకులారంపల్లె సర్పంచ్ హరిణి భర్త), పీలేరు పట్టణం యల్లమంద క్రాసుకు చెందిన సునీల్‌కుమార్ రెడ్డి (పీలేరు పట్టణ సచివాలయం-2 కన్వీనర్), దీపు, కరీం, మధు, వెంకటరమణ, సాయి అనే ఏడుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనలో మరికొంతమంది పాల్గొన్నట్లు సమాచారం ఉందని, వారందరినీ త్వరలోనే పట్టుకుంటామన్నారు. సంఘటనా స్థలానికి సమీపంలో ఉన్న పీలేరు పట్టణానికి చెందిన ఓ మైనారిటీ వైసీపీ నేత వాహనం ఆ తరువాత కనిపించకపోవడంపై పోలీసుల ప్రమేయం ఉందని పాత్రికేయులు ప్రశ్నించగా దాని గురించి తనకు తెలియదన్నారు.

పీలేరులో ఎస్పీ కృష్ణారావు మకాం

బీసీవై పార్టీ ప్రచార వాహనాల సంఘటన గురించి తెలుసుకున్న ఎస్పీ కృష్ణారావు సోమవారం రాత్రి 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు పీలేరులోనే మకాం వేశారు. చిత్తూరు జిల్లా పోలీసులతో సమన్వయం చేసుకుని వేపులబైలు వద్ద జరిగిన దాడిలో పాల్గొన్న వారి కోసం పీలేరు, కలకడ, వాల్మీకిపురం పోలీసు సర్కిళ్ల పరిధిలోని కొంతమంది ఎస్‌ఐలను బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 12 గంటల ప్రాంతంలో వారిలో కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసుకుని మంగళవారం ఉదయం అరెస్టు చేశారు.



సంఘటనా స్థలానికి సమీపంలో నిలిచి ఉన్న వైసీపీ నాయకుడి వాహనం

వాహనం మాయం...

వేపులబైలు వద్ద బీసీవై పార్టీ ప్రచార రథాలపై దాడికి వచ్చిన వారు ఉపయోగించినట్లుగా అనుమానిస్తున్న ఓ మహీంద్రా బొలెరో వాహనం సంఘటనా స్థలం నుంచి మాయం కావడంపై టీడీపీ నేతలు మండిపడ్డారు. సంఘటనా స్థలాన్ని సోమవారం సాయంత్రం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సందర్శించారు. అక్కడ పీలేరు మైనారిటీ నేతకు చెందిన వాహనం ఉండటాన్ని గమనించి అక్కడున్న పోలీసులకు తెలిపారు. అయితే సోమవారం రాత్రి ఆ వాహనం అక్కడి నుంచి మాయం కావడంపై కిశోర్ కుమార్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

అభివృద్ధి చేస్తామని నమ్మితేనే గెలిపించండి





రోడ్‌షోలో మాట్లాడుతున్న దేవగుడి ఆదినారాయణరెడ్డి పక్కన ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి, బీజేపీలో చేరిన జడ్పీటీసీ ఉమాదేవి

● మేం అధికారంలోకి వస్తే గండికోట నిర్వాసితులకు రూ.12 లక్షలు
● కొండాపురం మండలంలో ఆది, భూపేశ్ రోడ్‌షో

కొండాపురం, ఏప్రిల్ 30: అభివృద్ధి చేస్తామని నమ్మకం ఉంటేనే మమ్మల్ని గెలిపించండి అని ఎన్డీయే కూటమి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవగుడి ఆదినారాయణరెడ్డి తెలిపారు. కొండాపురం మండలంలో ఎన్డీయే కూటమి కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే గండికోట నిర్వాసితులకు రూ.12 లక్షల పరిహారం ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాలనీల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గండికోట బ్యాక్‌వాటర్ వల్ల పెన్నానది ఆవలి గ్రామాల రాకపోకలకు తన హయంలో శంకుస్థాపన చేసిన సంకేపల్లె బ్రిడ్జిని నిర్మిస్తామని, కొండాపురంలో రైళ్ల నిలుపుదలకు కృషిచేస్తానన్నారు. కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ టి.కోడూరులో సోలార్ ఏర్పాటు చేసే భూములకు ఎకరాకు రూ.45 వేలు ఇప్పిస్తామన్నారు. కాగా మండలంలోని ఎస్.తిమ్మాపురం గ్రామం నుంచి ఉదయం ప్రారంభమైన రోడ్‌షోకు అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవగుడి శివనారాయణరెడ్డి, టీడీపీ, బీజేపీ మండలాధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, నాగిరెడ్డి, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరు: ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్దీ మండలంలో వైసీపీ నుంచి ఎన్డీయే కూటమిలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. మంగళవారం ముద్దనూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి, ఆమె భర్త సురేష్‌యాదవ్, మామ బడుగు నరసింహులు, బడుగు రాజు వారితో పాటు పామిడి ఓబయ్య, పామిడి లక్ష్మీనరసింహుడు, పామిడి నరసింహ, ఎరుకల గంగన్న, ఓబుల్ మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షుడు రాజేశ్‌రెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వేల్పుచర్ల గ్రామంలోని కొంతమంది యాదవ కుటుంబాలు టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సమక్షంలో టీడీపీ చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేంద్రరెడ్డి, దామోదర్, రామాంజనేయరెడ్డి(బాబు) బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మైలవరం: సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదిపిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎం.కంబాలదిన్నె, రామచంద్రాయపల్లి, తొర్రివేముల, పెద్దకొమెర్ల, నవాబుపేట, దుగ్గనపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మల్లేల గురివిరెడ్డి, నర్సయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య


మహ్మద్‌బాషా మృతదేహం


పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ

● నిందితులను త్వరలో పట్టుకుంటాం : డీఎస్పీ

కమలాపురం రూరల్, ఏప్రిల్ 30: నగర పంచాయతీ పరిధిలోని పక్కీరువీధికి చెందిన మహ్మద్‌బాషా ఉరఫ్ ఘని (26) అనే యువకుడు సోమవారం అర్ధరాత్రి దారుణహత్యకు గురయ్యాడు. మంగళవారం హత్య జరిగిన స్థలాన్ని డీఎస్పీ షరీఫ్ స్థానిక సీఐ రామక్రిష్ణతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇందిరమ్మకాలనీకి చెందిన ముబారక్, మహ్మద్‌బాషాలకు గతంలో క్రికెట్ ఆట విషయమై గొడవ జరిగింది. అయితే మృతుడు తన స్నేహితులతో కలిసి తరచూ క్రికెట్ ఆడేందుకు వెళ్లేవాడు. ఆ సమయంలో మహ్మద్‌బాషా స్నేహితుడు షోయబ్‌కు ఇందిరమ్మకాలనీకి చెందిన ముబారక్ అనే వ్యక్తి మధ్య గొడవ జరిగింది. ఆ విషయంలో మృతుడు మహ్మద్‌బాషా తన స్నేహితునిపై దాడిని అడ్డుకున్నాడు. అప్పటి నుంచి ఇరువురి మధ్య మనస్పర్థలు వచ్చాయని తెలిపారు. ఇటీవల జరిగిన కమలాపురం ఉరుసులో కూడా ఘర్షణకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి 10 గంటలకు మహ్మద్‌బాషా అతని స్నేహితులు షోయబ్, జాఫర్‌లు వారి వీధిలో కూర్చుని ఉండగా.. ముబారక్, నూర్, యూనస్‌తో పాటు కొంతమంది యువకులు వచ్చి గతంలో జరిగిన సంఘటన మనసులో పెట్టుకుని గొడవపడ్డారు. దీంతో వీధిలోని పెద్దమనుషులు సర్దిచెప్పి పంపించారు. అయితే మళ్లీ సోమవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో కొంతమంది యువకులు మహ్మద్‌బాషా ఇంటి వద్దకు వచ్చి గట్టిగా తలుపుకొట్టారు. బయటకు వచ్చిన మహ్మద్‌బాషా తండ్రిపై మద్యం మత్తులో దాడికి పాల్పడగా.. మహ్మద్‌బాషా అడ్డుకున్నాడు. ఇదే అదనుగా అప్పటికే మారణాయుధాలతో వచ్చిన ఆ యువకులు మహ్మద్‌బాషాను అత్యంత కిరాతకంగా కత్తులతో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంను కూడా ఏర్పాటు చేశామని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ రామక్రిష్ణ, ఎస్ఐ హృషికేశవరెడ్డి పాల్గొన్నారు.

మా పోరాటానికి మీ ఓటు కలిస్తే న్యాయం

● డాక్టర్ వైఎస్ సునీత

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 30: దివంగత నేత వైఎస్ వివేకానందరెడ్డికి జరిగిన అన్యాయం మీకందరికి తెలుసు. పోరాటం చేస్తున్నాం, అందుకు మీ సహకారం అందించాలి తమ పోరాటానికి అమూల్య ఓటు కలిస్తే న్యాయం జరుగుతుందని వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తప్పు చేయాలి అనుకునే వారికి కూడా వెన్నులో భయం పుడుతుందన్నారు. ఒక్క మన ప్రాంతంలోనే కాదు ఎక్కడ ఎవరు తప్పు చేయాలన్నా.. వ్యవస్థ అనేది ఒకటి ఉందని నిలదీసే ప్రజలు ఉన్నారన్నారు. మీరు న్యాయం వైపు ఉంటారా.. అన్యాయం వైపు ఉంటారా ఆలోచన చేయండి. తన సోదరి షర్మిల ధర్మం వైపు నిలబడింది, ఆమెను గెలిపించాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున వైఎస్ షర్మిలకు హస్తం గుర్తుపై, కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ తరఫున కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న గాలి చంద్రశేఖర్‌కు కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే పాలగిరి, గోనుమాకులపల్లె, వీరపునాయునిపల్లె, సంగాలపల్లె, గంగిరెడ్డిపల్లె, ఉరుటూరు, కీర్తిపల్లె, పాయసంపల్లె తదితర గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కడప పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జండా, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ జండాలు ఎగరడం తథ్యమన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వాల పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్ సునీత


ముక్తిరామలింగేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా రథోత్సవం

ప్రొద్దుటూరుటౌన్, ఏప్రిల్ 30: రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వర ఆలయంలో స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సైకత లింగానికి మహన్యాసక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి, చండీమాతకు, ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. గంగరాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి రథంపై కొలువుదీర్చారు. పురవీధుల్లో శివనామస్మరణలతో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. దారి పొడవునా చెక్కభజన, కోలాటం, నర్సరావుపేట తీన్‌మార్ తప్పెట్లు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి రథోత్సవం జరిగింది.

మధ్యాహ్నం రామేశ్వరం మోరీల వద్ద రథోత్సవాన్ని నిలిపి సాయంత్రం రథోత్సవం కొనసాగింది. దారివెంట భక్తులు స్వామివారికి కాయాకర్పూరం సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీలో చేయి కోసుకున్న విద్యార్థి

వేంపల్లె, ఏప్రిల్ 30: ఇడుపులపాయ హాస్టల్ గదిలో చేతితో కిటికీ అద్దాలను కొట్టి చేయికోసుకున్న ఘటన ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మంగళవారం చోటు చేసుకుంది. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి కుటుంబ సమస్యల కారణంగా హాస్టల్‌లోని కిటికీ అద్దాలకు బలంగా కొట్టి చేతికి గాయం చేసుకున్నాడు. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్ : వీసీ


పరీక్షలను తనిఖీ చేస్తున్న వీసీ చింతా సుధాకర్

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 30: వైవీయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్ అయినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డిగ్రీ పరీక్షలను వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రహ్మంగారిమఠం, పుల్లారెడ్డిపేట డిగ్రీ కళాశాలలను తనిఖీ చేయగా, కాపీలు రాస్తున్న నలుగురు విద్యార్థులను డీబార్ చేశారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు కల్పించాలన్నారు. లోటుపాట్లకు తావిస్తే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 8 మంది విద్యార్థులు డీబార్ అయినట్లు ఈశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

మహిళ ఆత్మహత్య

ముద్దనూరు, ఏప్రిల్ 30: మండల పరిధి కొర్రపాడు గ్రామంలో మోపూరి అంజలి(32) అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ఆయన వివరాల మేరకు... కొర్రపాడు గ్రామానికి చెందిన మోపూరి అంజలి మూడు నెలలుగా అనారోగ్యంతో మానసికంగా బాధపడుతోంది. ఈ నెల 28న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందులో మాత్రలు కలిపి తాగింది. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రైవేటు ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి


మృతి చెందిన గుర్తు తెలియని వృద్ధుడు

చెన్నూరు, ఏప్రిల్ 30: మండలంలోని పులివెందుల బైపాస్ రోడ్డులో జేసీబీ మెకానిక్ షెడ్డు వేపచెట్టు కింద 75 సంవత్సరాల వృద్ధుడు మృతి చెందాడు. ఇతను ఒంటిపై నసెం రంగు లుంగీ, టవల్ ఉందని, కొద్ది రోజులుగా శాటిలైట్ సిటీ, అలంఖాన్‌పల్లె వద్ద భిక్షాటన చేస్తూ మతి స్థిమితం లేకుండా తిరిగేవాడని, వడదెబ్బతో మృతి చెందినట్లు ఆ ప్రాంత వాసులు చెబుతున్నారని పోలీసులు తెలిపారు.

కేజీసెట్ -2కే24కి ఏర్పాట్లు పూర్తి

● నేటి నుంచి కేజీసెట్ ప్రారంభం

సికెదిన్నె, ఏప్రిల్ 30: కేజీసెట్ 2కే24కి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. స్థానిక కేఎస్ఆర్ఎం, కేఎల్ఎం ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా మే 1 నుంచి 3వ తేది వరకు నిర్వహించే కేజీసెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆన్‌లైన్‌లో పరీక్షలు రాసేందుకు అభ్యర్థుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ పరీక్షను ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రెండు విడుతల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాల నుంచి 5,500 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని, రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఉంటే స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా అప్పటికప్పుడే పరీక్షకు హాజరు కావచ్చని సెట్ కన్వీనర్ కిశోర్‌కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంసెట్ తరహాలో నిర్వహించే ఈ పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబుళరెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ నాగేశ్వరప్రసాద్, కేఎల్ఎం ప్రిన్సిపల్ ఎంవీ రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాల కట్టడికి చర్యలు చేపట్టాలి

● అభ్యర్థుల ఖర్చుపై ప్రత్యేక నిఘా
● అధికారులకు ఎన్నికల పరిశీలకులు కునాల్ సిల్కి ఆదేశం


సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు

పులివెందుల టౌన్, ఏప్రిల్ 30: ఓటర్లను ప్రలోభాలు పెట్టే చర్యలను కట్టడి చేయాలని ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు కునాల్ సిల్కి ఆదేశించారు. తనిఖీల పేరుతో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. మంగళవారం పులివెందుల ఆర్వో కార్యాలయంలో ఎన్నికల బరిలో నిలిచిన 27 మంది అభ్యర్థులకు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు యంత్రాంగం చేపట్టిన చర్యలను సమీక్షించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఇప్పటికి గుర్తించి శిక్షణ కూడా ఇచ్చామన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతుల కల్పనతో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక దృష్టిపెట్టి భద్రతపరంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులంతా నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఈవీఎంలను భద్రపరిచే తరగతి గదిలో చేస్తున్న ఏర్పాట్లను, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, ఎలక్ట్రికల్ పరంగా ప్రత్యక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు తెలియజేసేలా పాత్రికేయులకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటుచేస్తామన్నారు. ఎన్నికలబరిలో నిల్చున్న అభ్యర్థులు కూడా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వో వెంకటేశులు, డీఎస్పీ వినోద్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.